17న జీఎస్ఎల్వి ఎఫ్14 రాకెట్ ప్రయోగం

నింగిలోకి ఇన్సాట్ త్రీ డి ఎస్ ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టనున్న ఇస్రో శాస్త్రవేత్తలు

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ శ్రీహరికోట నుండి ఈ నెల 17వ తేదీ జిఎస్ఎల్వి ఎఫ్14 రాకెట్ను శ్రీహరికోటలోని రెండవ ప్రయోగ వేదిక నుండి శాస్త్రవేత్తలు నింగిలోకి పంపనున్నారు.

---- వివరాలు మెయిన్‌లో ----

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

మంగళవారం 13 ఫిబ్రవరి 2024 8పేజీలు

గ్రామాల అభివృద్ధే

జగన్మోహన్ రెడ్డి ధ్యేయం

----- డిప్యూటీ సీఎం నారాయణస్వామి -----

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : గ్రామాల అభివృద్దే సీఎం జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. గంగాధరనెల్లూరు మండల కలిజవేడు పంచాయతీ కె. నాశంపల్లెలో నూతనంగా నిర్మిం చిన తాగునీటి ట్యాంకుతో పాటు కలిజవేడులో కొత్తగా ఏర్పాటు మినరల్ వాటర్ ప్లాంటును సర్పంచ్ నీలావతి, జైన్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రెసిడెంట్ నందనూరు సుబ్రమణ్యం రెడ్డిలతో కలిసి డిప్యూటీ సీఎం సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం వెళ్లినప్పుడు కలిజవేడు పంచాయతీలో పర్యటించి నపుడు కొన్ని సమస్య లను తన దృష్టికి స్థానిక నేతలు తీసుకొచ్చారని వారి విన్నపం మేరకు నిధులు మంజూరు చేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ అధ్యక్షుడు పూర్ణ చంద్రారెడ్డి , ఎంపీడీవో భాస్కర్, డీటీ తులసిరామ్ , నేతలు చిన్నమరెడ్డి, గుణశేఖర్ రెడ్డి, సురేంద్ర రెడ్డి, పట్టాభిరెడ్డి, ఏకాంబరం, వెంకటరెడ్డి, మునిరాజారెడ్డి, రూప కుమార్ రెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

హమాలీ కార్మికులకు

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హమాలీ కార్మికులు ధర్నా

విశాలాంధ్ర - తిరుపతి: రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని జరుగుతున్న ధర్నా కార్యక్రమాల్లో భాగంగా తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ రామనాయుడు సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ లు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని చాలా కాలంగా ఏఐటియుసి పోరాటం చేస్తుందని అందులో భాగంగానే ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరుగుతుందని ప్రభుత్వాల నుండి హామాలి కార్మికులకు ఎలాంటి రక్షణ లేకుండా పోతుందని హామాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఉండడం ద్వారా 45 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి 6వేలు రూపాయలు పింఛను అదే విధంగా ప్రమాద బీమా సౌకర్యం కుటుంబంలో చదువుకునే పిల్లలకు, వివాహం జరిగే పిల్లలకు గర్భవతులు అయిన వారికి ప్రభుత్వం నుండి సంక్షేమ బోర్డు నుండి ఆర్థిక సహకారం అందుతుందని అలాంటి సంక్షేమ బోర్డు ను భవన నిర్మాణ కార్మికులకు ఏఐటియుసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు జరిగిన తర్వాత పార్లమెంటులో ప్రైవేటు బిల్లు పెట్టి భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ను సాధించిన ఘనత ఏఐటియుసి దని అలాగే ఇప్పుడు కూడా హామాలి కార్మికులకు సంక్షేమ సాధనకై రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలకు రూపకల్పన చేస్తుందని అదేవిధంగా దేశంలో ఉన్నటువంటి అన్ని రాష్ట్రాల్లో కూడా ఇలాంటి సంక్షేమ చట్టం కావాలి అని పెద్ద ఎత్తున పోరాటాలకు ఏఐటియుసి పూనుకుంటుందనీ అందుకోసం హమాలి కార్మికులందరూ పెద్ద ఎత్తున పోరాటాల్లోకి రావాలి అని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి హమాలీ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు జిల్లా అధ్యక్షులు ఎన్.డి.రవి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి జిల్లా ఆఫీస్ బేరర్స్ శ్రీరాములు హమాలీ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏ బాబు నాయకులు నాగరాజు సుబ్రహ్మణ్యం ఆర్ వి రమేష్ ఏపీ బాల మహేంద్ర అల్లాబకస్ శ్రీనివాసులు. తదితరులు పాల్గొన్నారు

బాలికలు ఉన్నత విద్యావంతులు కావాలి: కలెక్టర్

పోటీల్లో విజేతలకు ప్రశంసా పత్రాలు, నగదు బహుమతి

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: స్థానిక కలెక్టరేట్ స్పందన హాల్‌లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీ శ పాల్గొన్నారు. ఇందులో జిల్లాలోని వివిధ పాఠశాలలలో ఆడపిల్లల పరిరక్షణకై గర్భస్థ పూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్ష నిషేధ చట్టం - 1994 అంశపై నిర్వహించిన వ్యాస రచన, డ్రాయింగ్, వక్తృత్వ పోటీలలో పాల్గొని గెలుపొందిన జిల్లా స్థాయి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన మొత్తం 9 మంది ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు జిల్లా కలెక్టర్ చేతుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలతో పాటు మొదటి స్థానం పొందిన వారికి రూ. 3000, ద్వితీయ బహు మతి పొందిన వారికి రూ. 2000, తృతీయ స్థానంలో నిలిచిన వారికి రూ. 1000 నగదు బహుమతి అందచేసారు. కలెక్టర్ మాట్లాడుతూ బాలికలు ఎందులోనూ తీసిపోరని, బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సోదాహరణంగా తెలుపుతూ, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరారు. అనం తరం విద్యార్థినులతో, ఉపాధ్యాయులతో, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ల తో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. బాలికలు బాగా చదువుకుని ఉన్నత స్థాయి కి ఎదగాలని, అన్ని రంగాలలో వారు ముందుకు వెళ్లాలని ఆకాం క్షిస్తున్నానని జిల్లా కలెక్టర్ అన్నారు. వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. శ్రీహరి, జిల్లా విద్యా శాఖ అధికారి వి.శేఖర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు ఐశా, పావని, డిపిఎంఓ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి ఎస్పీకి ఆత్మీయ వీడ్కోలు

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: విధినిర్వహణలో మెరుగైన బాధ్యతలు నిర్వర్తించి బదిలీ పై వెళ్లిన తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డికి సోమవారం ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈమేరకు సోమవారం స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో నిర్వహించిన సభలో గౌరవ వందనం ఇచ్చారు. పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ఎస్పీ పరమేశ్వర రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో, పరిపాలనలో సహాయ సహకారాలు హెూంగార్డ్ స్థాయి నుండి ఉన్నత అధికారుల వరకు అందించారని గుర్తు చేసుకున్నారు. తిరుపతి జిల్లాలో ఇంతకాలం పనిచేయడం గర్వంగా ఉందని, ఈ రెండేళ్ల కాలంలో ప్రతి ఒక్కరూ అహర్నిశలు కష్టపడి తనకు స్ఫూర్తిదాయకమైన విజయాన్ని అందించారని తెలిపారు. ఎస్పీగా తన ఇచ్చిన సూచనలు పాటిస్తూ పోలీసు వ్యవస్థ గౌరవాన్ని నిలబెట్ట డంలో కృషిచేసిన అధికారులకు, కిందిస్థాయి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

తిరుపతి ఎస్పీకి ఆత్మీయ వీడ్కోలు

(మొదటి పేజీ తరువాయి) ఎస్పీగా పనిచేసిన కాలంలో ఎవరి పట్ల నైనా పరుషంగా ప్రవర్తించి ఉంటే, ఎవరి మనసుల నైనా గాయపరిచేలా వ్యవహరించి ఉంటే, అది విధి నిర్వహణలో భాగమే కానీ వ్యక్తిగతమైన కక్షసాధింపు ధోరణి ఏమాత్రం కాదని వెల్లడించారు. ఇక్కడ పనిచేసిన ఈ మధురా నుభూతిని జీవిత కాలంలో మరిచిపోనని, తనతో నడిచిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న కాలంలో ఒక మంచి అవకాశం దక్కినప్పుడు తిరిగి మళ్లీ మీతో పనిచేసే సందర్భం తప్పకుండా వస్తుందని ఆశిస్తూనన్నారు. అనంతరం పోలీస్ కవాతు వాహనంలో ఎస్పీని మర్యాదపూర్వకంగా కూర్చోబెట్టి జిల్లా పోలీసు యంత్రాంగం వాహనానికి పూలతాడును కట్టి లాగుతూ ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు (పరిపాలన), కులశేఖర్ (శాంతి భద్రత), విమల కుమారి (నేర విభాగం), రాజేంద్ర (సెబ్), జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

మధ్యాహ్నం భోజనం కార్మికులకు వెంటనే జీతాలు ఇవ్వాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర- వరదయ్యపాలెం : వరదయ్యపాలెం మండలంలోని మధ్యాహ్న భోజన పథకం కింద పని చేసే కార్మికులకు పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలని ఏఐటీయూసీ మధ్యాహ్న భోజనం కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ఈరోజు వరదయ్యపాలెం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది ఈ ధర్నా ఉద్దేశించి సత్యవేడు నియోజకవర్గ ఏఐటీయూసి గౌరవ అధ్యక్షులు అంబాకం చిన్ని రాజ్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం పథకం కార్మికులకు మూడు నెలల పెండింగ్ జీతాలను వెంటనే ఇవ్వాలని ధరలకు అనుగుణంగా బిల్లుల రేట్లు పెంచి నెలనెలా ఇవ్వాలని కార్మికులకు పని భద్రత కల్పించి ఈఎస్ఐ పిఎఫ్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం 26,000 పెంచాలని డిమాండ్ చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్కీం వర్కర్లు ఔట్సోర్సింగ్ పేరుతో మధ్యాహ్న భోజనం కార్మికులు ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు గ్రీన్ అంబాసిడర్ కార్మికులు ఇతర ఔట్సోర్సింగ్ స్కీం పేరుతో శ్రమ చేయించుకుంటూ వాళ్ళ రక్త మాంసాలను హరిస్తున్నాయని చిన్ని రాజా ఆవేదన వ్యక్తం చేశారు మధ్యాహ్న భోజనం కార్మికుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని మధ్యాహ్న భోజనం తయారుచేయడానికి గ్యాస్ సిలిండర్లు ప్రభుత్వం సరఫరా చేయాలని కేరళ తమిళనాడు తరహాలో మధ్యాహ్నం భోజనం పథకాన్ని అన్ని సౌకర్యాలతో నడపాలని పై రాష్ట్రాలలో కార్మికులకు 8000 ప్రతినెల కచ్చితంగా అభ్యర్థులు ఇస్తుంటే మన రాష్ట్రంలో మూడు నెలలకు ఆరు నెలలకు ఇస్తున్నారు బిల్లులు నెల నెల జీతం కచ్చితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి సత్తివేడు నియోజకవర్గం అధ్యక్షులు అన్నాదొరై సంఘంనాయకులుమునిచంద్ర ముని రాజమ్మ బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్సీపీలోకి టిడిపి వలసలు

పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : చంద్రగిరి నియోజకవర్గ పరిధిలో వైఎస్ఆర్సీపీలోకి వలసల పర్వం కొనసాగుతోంది. చంద్రగిరి మండలం ఎం.కొంగరవారి పల్లి పంచాయతీ ముంగిలి పట్టుకు చెందిన 20 కుటుంబాలు తొలి నుండి టిడిపిలో కొనసాగి.. నేడు వైఎస్ఆర్సీపీ కండువాలు కప్పుకున్నారు. సోమవారం తుమ్మలగుంటలోని నివాసం వద్ద తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చొరవ, చేపట్టిన అభివృద్ధి పనులు, నా అనుకుని ప్రజలకు చేస్తున్న సేవాతత్వానికి ఆకర్షితులై పార్టీలో చేరినట్లు ముంగిలి పట్టుకు చెందిన 20 కుటుంబాలు అన్నారు. వైఎస్ఆర్సీపీ జిల్లా యూత్ జాయింట్ సెక్రటరీ యశ్వంత్ చౌదరి ఆధ్వర్యంలో చేరిన వారిలో కె.నారాయణ స్వామి, టి.మురళి, కె.సురేష్, టి. సీమాన్, కె గణేష్, డి. రాజేంద్ర, పేదర్, ఐ.రాజేష్, కె.మాధవి, టి.పరిమళ, జి.రేణుక, టి. తంగమని, కె.లక్ష్మీదేవి, ఐ.మాధవి, కె. రెడ్డమ్మ, పి.సరస్వతి తదితరులు ఉన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి విజయమే కాదు అత్యధిక మెజారిటీ కోసం మా వంతు బాధ్యతగా కృషి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పంచాయతీ అధ్యక్షులు బాబు నాయుడు,సుధాకర్ , చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తీశ్వరాలయంకు వెండి దర్పణం విరాళం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తీశ్వరాలయంకు వెండి దర్పణంను ఆలయ పాలకమండలి సభ్యులు కొండూరు సునీత నంద దంపతులు విరాళంగా అందించారు. ధర్మకర్తల మండలి సభ్యురాలైన కొండూరు సునీత, నరసింహులు(నంద) దంపతులు సుమారు ఒక లక్ష పదివేల రూపాయలు విలువచేసే వెండి దర్పణాన్ని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి స్థానిక శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజురు తారక శ్రీనివాసులు వారి ఆధ్వర్యంలో విరాళంగా అందజేశారు. నిస్వార్థంగా సేవలను అందిస్తు జ్ఞాన ప్రసూనామ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లకు వెండి దర్పణం అందించడం అభినందనీయమని ఈసందర్భంగా నంద దంపతులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

వేడుకగా యల్లంపాటి కోటేశ్వరబాబు జన్మదిన వేడుకలు

---- వెయ్యి మందికి అన్నదానం ----

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: 'ఆంధ్రశ్రీ' అవార్డు గ్రహీత, ప్రముఖ సంఘ సేవకులు, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ఛైర్మన్, యల్లంపాటి కోటేశ్వరబాబు జన్మదిన వేడుకలు సోమవారం వేడుకగా నిర్వహించారు. ఈయన జన్మదినం పురస్కరించుకుని స్నేహితులు, అభిమానులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని బీపీ అగ్రహారం వెంకటగిరి బస్టాండ్ ఆటో స్టాండ్ నందు హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు వెయ్యి మందికి అన్నదానం చేశారు. అక్కడ ఆయనకు వందలాది మంది జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కోటేశ్వరబాబు ఇలాంటి జన్మదిన శుభాకాంక్షలు జరుపుకోవాలని వారు ఆకాంక్షించడంతో పాటు పలువురు ఆశీర్వదించారు. ఇక జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి ఆధ్వర్యంలో తొట్టంబేడు మండలం శివనాథపురంలో గల అమ్మ ఆశ్రమంలో వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు చేసుకున్నారు. అక్కడ వృద్ధుల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కోటేశ్వరబాబును కలవగుంట భరత్ రెడ్డి ముక్కంటి శేషవస్త్రంతో సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా కోటేశ్వరబాబు మాట్లాడుతూ... అమ్మ ఆశ్రమంలో వృద్ధుల మధ్య జన్మదినం జరుపుకోవడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. అందరి ఆశీర్వాదంతో తాను సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మంచి మనసు గల ఎంతో మంది తనకు అండగా నిలవడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా ఈ సేవా కార్యక్రమాలు కొనసా గిస్తామన్నారు. ఇక కోటేశ్వరబాబు మిత్ర బృందం శ్రీకాళహస్తిలో పలుచోట్ల సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అన్నదానాలు చేశారు. కాగా యల్లంపాటి కోటేశ్వరబాబు జన్మదినం పురస్కరించు కునని ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన వారితో పాటు శ్రీకాళహస్తికి చెందిన పలువురు ప్రముఖులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో దివంగత మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు,వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ మధు రెడ్డి, ప్రముఖ సంఘ సేవకులు సామాను శ్రీధర్ రెడ్డి, బొల్లినేని జగన్నాథంనాయుడు, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ జాతీయ అధ్యక్షులు నాగేశ్వర రావు, స్టేట్ ఛైర్మన్ బల్ల శ్రీనివాస్, డాక్టర్ కుసుమకుమారి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతినాయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్డివారి గురవారెడ్డి, విశాలాంధ్ర బ్యూరో ఇన్ ఛార్జి ప్రసాద్ రెడ్డి, డాక్టర్ పైడి అంకయ్య, జనసేన శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇంచార్జ్ వినుత కోటా, సీపీఐ ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య, కొట్టే సాయి, తొట్టంబేడు మండలం టీడీపీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు, టీడీపీ నేత సత్రవాడ ప్రవీణ్, సినీ నటులు సుమన్, గౌతమ్ రాజు, గుండు సుదర్శన్, గజల్ శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి, తెలుగునాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి, డా. యం. ఉమేష్ రావు, శ్రీకాళహస్తి పురపాలక సంఘం మాజీ వైస్ ఛైర్మన్, తెలుగుదేశం పార్టీ వన్నెకుల క్షత్రియ సాధికార కమిటీ సభ్యులు మిన్నల్ రవి, గాండ్ల తెలికుల సాధికార కమిటీ సభ్యులు కన్నావరం హరిబాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బీమాల భాస్కర్ ముదిరాజ్, వజ్రం కిషోర్, చింతగింజల సునీల్, సీనియర్ పాత్రికేయులు వలిపి శ్రీరాములు, వెంకటేష్, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర సభ్యులు వినుకొండ మాధురి, రాధిక, రవికుమార్, హరీష్, భరత్ కుమార్ నాయుడు, నాగరాజు, బాలు,లవ కుమార్, సుజిత్ శంకర్ రెడ్డి, రామసేతు ఆటో యూనియన్ నాయకులు తదితరులు ఉన్నారు.

బియ్యపు మధుసూదనరెడ్డిని మరోసారి ఆశీర్వదించండి: బియ్యపు శ్రీవాణిరెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి బియ్యపు మధుసూదనరెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని ఆయన సతీమణి బియ్యపు శ్రీవాణిరెడ్డి విజ్ఞప్తి చేశారు. తొట్టంబేడు మండలం బసవయ్యపాలెం, చర్చి కాంపౌండ్, ఎస్టీ కాలనీ, జ్ఞానమ్మకండ్రిగ, హరిజనవాడలో సోమవారం ఆమె పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి వైసీపీ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ఈ సంక్షేమ పథకాలు కావాలంటే వైసీపీని మరోసారి గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నిర్మలమ్మ, కొన్నలి రమేష్, వెంగళరావు, భాస్కర్ నాయుడు, మురళీనాయుడు, ముకుంద నాయుడు, వాసు, ముని రాజా, రాజశేఖర్, తీర్థ రామన్, లక్ష్మి, దీపక్, శేఖర్ రెడ్డి, నాగమణి, కోవి చంద్రయ్య నాయుడు, మణి నాయుడు, గంగాధర్, భాస్కరరెడ్డి, ప్రసాద్, చంద్రబాబు, భక్తవత్సలం తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలలో స్పోర్ట్స్ మీట్ సెలెబ్రేషన్స్

విశాలాంధ్ర - నాయుడుపేట రూరల్: పట్టణ పరిధిలో గల శ్రీ చైతన్య పాఠశాలలో సోమవారం స్పోర్ట్స్ మీట్ సెలబ్రేషన్స్ అట్టహా సంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా ప్రిన్సిపాల్ అంబటి.రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహన్ని మరియు గెలుపు, ఓటమి ల అనుభవాన్ని కలిగిస్తూ పోటీతాత్వాన్ని పెంపోం దిస్తాయని పేర్కొన్నారు. అంతేకాకుండా విద్యార్థులు శారీరక ఆరోగ్యం, చురుకుదనం కలిగి నిరంతరం చైతన్యవంతముగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ క్రీడాస్ఫూర్తి కలిగివుండాలని సూచించారు. అనంతరం విద్యార్థి బృందాలు ప్రదర్శించిన మార్చ్ పాస్ట్ (కవాతు), సాంస్కృతిక ప్రదర్శన ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఇన్చార్జులు శ్రీదేవి, రేఖ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉంటా : ఆనం రామనారాయణ రెడ్డి

సాగునీరు ఇవ్వకుండా రైతులను ఈ ప్రభుత్వం మోసం చేస్తోంది

విశాలాంధ్ర -బాలాయపల్లి : రాబోవు ఎన్నికలలో వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఏదో ఒక పార్టీ తరపున పోటీలో ఉంటానని వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు .సోమవారం మండల కేంద్రంలోని వైయస్సార్ కేపీ సమావేశ భవనంలో ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రైతులకు సాగునీరు ఇవ్వకుండా ప్రభుత్వం మోసం చేస్తోందని విమర్శించారు. మండలంలో సుమారు 11000 ఎకరాలలో వరి పైరు పండిస్తుంటే ఇప్పుడు సాగు నీరు ఇవ్వనందువల్ల పైర్లు ఎండిపోయే పరిస్థితి ఉందన్నారు. ఒక్క టీఎంసీ నీళ్లు ఇస్తున్నామని చెబుతున్న వాస్తవ పరిస్థితి ఆ విధంగా లేదన్నారు. ఐ ఏ బి సమావేశంలో రైతులు పరిస్థితి తెలియచేసుంటే ఐదు టీఎంసీలు నీళ్లు వచ్చేవన్నారు. రోడ్డు నేనే మంజూరు చేయించా బంగారుపేట నుండి గొల్లపల్లి వరకు 10మీటర్లు వెడల్పు తో 21 కిలోమీటర్లు రోడ్డు నాకు కేంద్ర ప్రభుత్వం తో ఉన్న పరిచయాలతో ఎంపీలు బల్లి దుర్గాప్రసాద్,గురుమూర్తి సహకారం తో 42 కోట్ల రూపాయలు తో మంజూరు చేయించాను అన్నారు. కాంట్రాక్టర్ 5.50 కిలోమీటర్లు రోడ్డు నిర్మాణం తో పాటు అంబలపూడి, వెంగమాంబ పురం, మాటుమడుగు వద్ద సిమెంట్ రోడ్లు నిర్మాణం,20కల్వర్టులు పూర్తి చేసాడని 10కోట్ల రూపాయలు కు బిల్లు పెట్టాల్సి ఉండగా రాష్ట్ర ప్రభుత్వం కనీసం బిల్ అప్లోడ్ చేసే అవకాశం ఇవ్వలేదని అందువల్లనే రోడ్డు నిర్మాణం ఆగిపోయింది అన్నారు. కొందరు నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. నేనే రోడ్డు నిర్మాణం ఆపాను అని అనడం కరెక్ట్ కాదన్నారు. జగనన్న లేఔట్ నిర్మాణం చేసిన వారికి ఇప్పటివరకు బిల్లులు రాలేదన్నారు. అంతేకాకుండా ఎన్ఆర్ఈజీఎస్ లో బిల్లులు రాకపోతే హౌసింగ్ ద్వారా బిల్లులు మంజూరు చేస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం ఇంకా చేయకపోవడం వల్ల గ్రామాల్లోని నాయకులు నష్టపోయారన్నారు. జగనన్న లేఔట్ లో ఇల్లు నిర్మాణాలే లేకుంటే కరెంట్ బిగిస్తే వాటి కి కాపలా ఎవరు ఉంటారని ఆయన ప్రశ్నింశారు. జిజిఎంపి బిల్లుల రానందు వల్లే పనులు చేసేందుకు ఎవరు ముందుకు రావడం లేదన్నారు మండలంలో 160 పనులకు గాను 59 పనులు మాత్రమే పూర్తి అయ్యాయని 101 పనులు ఇంకా మొదలు కాలేదు అని 59 పనులకు కూడా ఇంకా బిల్లులు రాలేదు అన్నారు. సచివాలయం నిర్మాణాలు పూర్తయి రెండు సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు క్వాలిటీ కంట్రోల్ క్లియరెన్స్ ఇవ్వకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నింశారు. వచ్చే వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చేయాలని ఆయన అధికారులకు సూచి ంచారు. తాను జయంపు కు హాస్పిటల్ మంజూరు చేయించి, స్థలం కూడా తాను ఉండగానే కేటాయించాను అని ఇప్పటివరకు సంవ త్సరం నుండి డాక్టర్ బాలాయపల్లి లోనే ఉండటం మంచిది కాదన్నారు.

ఆశాకార్మికుల సమస్యలు పరిష్కారానికి

ప్రభుత్వం చొరవచూపాలి: ఏఐటియుసి

విశాలాంధ్ర- పుత్తూరు : ప్రాంత ఏరియా ఆశా వర్కర్స్ జనరల్ బాడీ సమా వేశం పుత్తూరు అంబేత్కర్ భవన్ లో జరిగింది ధనలక్ష్మి గారి అధ్యక్షతన సమావేశానికి ముఖ్య అతిధులుగా ఏఐటియుసి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి రాధాకృష్ణ ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు హైమావతి లు హాజరై ప్రసంగించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ రెండు లక్షల రూపాయలు ఇవ్వాలని నాణ్యమైన యూనిఫామ్ రెండు జతలు ఇవ్వాలని సమయపాలన పెట్టాలని అలా కాకుండా ఆశా కార్మికులు చేయవ లసిన పనులనే కాకుండా ఇతర పనులు కూడా వారి దగ్గర నుండి బలవంతంగా చేయిస్తు న్నారని రాత్రి పగలు తేడా లేకుండా పనులు అప్పచెబుతున్నారని రోజుకు ఒక సర్వే పేరుతో సర్వేలు చేస్తున్నారని వీటికే కావలసిన సదుపాయాలు కుల సమకూర్చడం లేదని వారు అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు మహేష్ మాట్లాడుతూ పుత్తూరు వడమాల పేట నారాయణవనం కుప్పం బాదూరు కమ్మపల్లి గ్రాం తాల్లో ఆశా కార్మికులను ఐక్యం చేసి వారి హక్కుల కోసం పోరాటాలకు సంబంధం కావాలని అందుకు ఏఐటీ యూసీ అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తుంది అని అన్నారు ఇంకా ఈ కార్యక్ర మంలో మారెమ్మ భారతి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

జన ఔషధ దుకాణం ప్రారంభం

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం తంగేళ్లపాళెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థ కార్యాలయ ప్రాంగణంలో సోమవారం శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధు సూదనరెడ్డి జన ఔషధ దుకాణం ప్రారంభించారు. తక్కువ ధరకే ఇక్కడ మందులు దొరుకు తాయని... ప్రజలు ఈ అవకాశం వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉన్నం వాసుదేవనాయుడు, మునిరత్నం, పీఏసీఎస్ చైర్మన్ మణినాయుడు, కోవి చంద్రయ్యనాయుడు, భక్తవత్సలం, ప్రభాకర్, గంగాధర్, ఢిల్లీబాబు, కొన్నలి రమేష్, షబీర్ బాషా, షరీఫ్, చింతా రాజేంద్ర, దామోదరం తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ భవనం ప్రారంభం

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం చిట్టత్తూరులో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రాన్ని సోమవారం శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి ప్రారంభించారు. ప్రజల వద్దకు పాలన తెచ్చి మెరుగైన సేవలు అందించ డానికే ముఖ్యమంత్రి జగన్ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేశారని ఈ సందర్భంగా బియ్యపు మధుసూదనరెడ్డి చెప్పారు. ఈ కార్యక్ర మంలో ఉన్నం వాసుదేవనాయుడు, కోవి చంద్రయ్య నాయుడు, మునిరత్నం, సర్పంచ్ కృష్ణ మూర్తి, ఎంపీటీసీ శైలజ, గిరిరెడ్డి, భాస్కర్ రెడ్డి, అల్లియా, గజేంద్రరెడ్డి, రామచంద్రయ్య, వెంక టసుబ్బారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, గురునాథం, రామసుబ్బయ్య, చెంచురాఘవరెడ్డి, మణినా యుడు, కొన్నలి రమేష్, షబ్బీర్ భాష, చింతా రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత మహోత్సవ అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - పుంగనూరు:-రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఆర్టీసీ డిపో మేనేజర్ సుధాకర్ అయ్యా ఆధ్వర్యంలో ఆర్టీవో సుప్రియ ఆర్టీసీ అభివృద్ధి కమిటీ చైర్మన్ జయరాం రెడ్డి అధ్యక్షతన ఆర్టీసీ డిపో నుండి మున్సిపల్ కార్యాలయం వరకు రోడ్డు భద్రత అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్టీవో సుప్రియ మాట్లాడుతూ రోడ్డు భద్రత నియ మ నిబంధనలు వాహనదారులు అవగాహన కలిగి ఉండాలని నిబంధనలు మేరకు ప్రతి ఒక్క రూ వాహనాన్ని నడిపి తమ గమ్యస్థానాలు చేరుకొని ప్రాణాలను కాపాడుకోవాలని కోరడం జరిగింది అనేకమంది యువత ఇష్టం వచ్చినట్లు వాహనాలు నడిపి తమ ప్రాణాలను పోగొ ట్టుకొని వారి కుటుంబాలకు మనోవేదన కలిగించడం జరుగుతున్నది అన్నారు ప్రజలను వాహ నదారులను మేలుకొల్పడం కోసమే ప్రతి సంవత్సరం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహి స్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది ఆర్టీవో ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆదర్శంగా వేంకటపతి నగర్

40 ఏళ్ల నాటి సమస్యకు శాశ్వత పరిష్కారం - రూ.42 లక్షల సచివాలయం భవనం ప్రారంభం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలంలో వేంకటపతి నగర్ పంచాయతీ ఆదర్శంగా నిలుస్తోందని తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చొరవతో 40 ఏళ్ల నాటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు.గ్రామకంఠం నివాస స్థలాలకు రిజిస్ట్రేషన్లు సాగుతున్నయని వివరించారు.సోమవారం పంచాయతీ పరిధిలో రూ.42 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ముఖ్య అతిథిగా హాజరైన తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రారంభిం చారు.సర్పంచ్ విజ్ఞాపన మేరకు ప్రహరీ నిర్మాణానికి కూడా అప్పట కప్పుడే ఆమోదం తెలుపుతూ మోహిత్ రెడ్డి అధికారులకు సిఫార్సు చేశారు.అంతే కాకుండా సాయి వెంకట్,సాయి ధరణి, లక్ష్మీనారా యణ ,వర్ష విశ్వనాథ లేవుట్ లలో రూ.16 లక్షలతో ఏర్పాటు చేసిన బోరు,పైప్ లైన్ తదితరాలను ప్రారంభించారు. తాటితోపు ప్రధాన రహదారి నుంచి వేంకటపతి నగర్ రైల్వే బ్రిడ్జి వరకు రూ.33 లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమాలు ప్రజల నడుమ పండుగ వాతావరణంలో సాగాయి. మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మోహిత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ కార్యాలయాలు పూర్తి చేసుకు న్నాయని,త్వరలో అన్ని ప్రారంభం కానున్నాయని సర్పంచ్ చిన్ని యాదవ్ తెలిపారు.ప్రజలకు నిస్వార్ధంగా సేవ చేస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి పంచాయతీ ప్రజలు రుణపడి ఉన్నామ న్నారు.2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి విజయానికి సంకల్పిస్తామని చిన్నియాదవ్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రత్నమ్మ, ఎంపీపీ యశోద, వైస్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి, సర్పంచ్ చిన్ని యాదవ్ ఎంపీటీసీ నారా యణమ్మ తదితరులు పాల్గొన్నారు.

రుద్రహోమం మండపం ప్రారంభం

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో రూ.13 లక్షలతో మరమ్మతులు చేసిన రుద్రహోమం మండపాన్ని సోమవారం శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ప్రత్యేక పూజలు చేశారు. ఇక ధర్మకర్తల మండలి సభ్యురాలు కొండూరు సునీత, నంద దంపతులు సుమారు రూ.1.10లక్షలు విలువ చేసే వెండి దర్పణం విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో పులివర్తి వినిల్

విశాలాంధ్ర - తిరుపతి : బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్ర మంలో భాగంగా చంద్రగిరి టిడిపి ఇన్చార్జి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ సోమవారం కూరపర్తివారిపల్లి పంచాయతీ యందు మీ ఇంటికి మీ పులివర్తి నాని కార్యక్రమం నిర్వహించడం జరిగింది.నేడు రాష్ట్రంలో అవినీతి అక్రమాలు తప్ప అభివృద్ధి ఏమీ లేదని ఇంటింటి ప్రచారం చేసి కరపత్రాలు పంపిణీ చేశారు.రానున్న 2024 ఎన్నికల్లో పులివర్తి నానిని చంద్రగిరి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.అధిక ారంలోకి రాగానే పేద బడుగు బలహీన వర్గాలు యువ తకు ఉద్యోగ అవకాశాలు, మామిడి రైతులకు కోల్డ్ స్టోరేజీలు తలకోన ఆలయాన్ని మాస్టర్ ప్లాన్ ప్రకారం మరింత అభివృద్ధి చేసి డీకేటి భూములను రిజిస్ట్రేషన్ చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన మండల కమిటీ సభ్యులు

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలం దాసుకుప్పం జడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథక ఆమలను మండల కమిటీ సభ్యులు పరిశీలించారు.జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులుగా పనిచేస్తున్న జ్యోతి సస్పెండ్ కావడంతో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండల కమిటీ పరిశీలన చేయడం జరిగింది.సోమవారం ఎంపీడీవో చంద్రశేఖర్,ఎంఈఓ రవి, రెవెన్యూ డిటి రవిచంద్రబాబు తదితరులు జడ్పీ ఉన్నత పాఠశాల సందర్శించి పాఠశాల నిర్వహణను,మధ్యాహ్న భోజన పథక అమలను తనిఖీ చేశారు.ఈ నేపథ్యంలో సురుటుపల్లి ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి,ఎంపీటీసీ బాలయ్య,గ్రామ సర్పంచ్ రవి రెడ్డి తదితరుల సమక్షంలో మండల కమిటీ మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి రుచి చూడడం జరిగింది.ఈ క్రమంలో మహిళా వంట కార్మికులకు పలు సూచనలు ఇచ్చారు.ప్రతిరోజు మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్య తతో కూడిన భోజనాన్ని వడ్డించాలన్నారు. తదనంతరం విద్యార్థులు కొందరు ఇంటి వద్ద నుంచి భోజనాన్ని క్యారియర్ ద్వారా తెచ్చుకోవ డాన్ని మండల కమిటీ ఆరా చేసింది. విద్యార్థుల ప్రతి ఒక్కరూ పాఠశాలలో సిద్ధం చేస్తున్న భోజనాన్ని తినేటట్టు చూడాలే తప్ప,నాణ్య తలో ఎలాంటి రాజి ఉండకూడద న్నారు.అనంతరం తల్లిదండ్రుల కమిటీ సమావేశం నిర్వహిం చారు.పాఠశాల హెచ్ఎం జ్యోతి సస్పెండ్ కావడంతో ఒకటి రెండు రోజుల్లోనే సీనియర్ ఉపాధ్యా యులకు హెచ్ఎం ఇన్చార్జి బాధ్యతలకు సంబంధించి జిల్లా విద్యాశాఖ అధికారుల నుంచి ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉన్నట్టు ఈ సందర్భంగా ఎంఈఓ రవి చెప్పారు.

ముక్కంటి సేవలో ఇటలీ దేశస్థులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వ రస్వామిని సోమవారం ఇటలీకి చెందిన సుమారు 15మంది భక్తులు దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వీరికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షి ణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

వెంకటేగౌడ సభలను విజయవంతం చేద్దాం: ఎంపీపీ

విశాలాంధ్ర - వి.కోట: పలమనేరు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా వెంకటేగౌడ రెండో సారి పోటీచేయనుండటంతో ఆయన సొంతమండలం వి. కోట లోని ప్రతి పంచాయతీలోనూ నిర్వహించతలపెట్టిన సభలను విజయవంతం చేయాలని ఎంపిపి కె. యువరాజ్ కోరారు. ఈ నెల 12 వ తేదీ అనంతరం వి. కోట మండలం లోని పద్దెనిమిది పంచాయతీలోనూ ఎమ్మెల్యే వెంకటేగౌడ పర్యటించనున్నారని తెలిపిన ఆయన ముందస్తు ప్రచారం తో పాటు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అందుకున్న లబ్దిదారులకు మరో సారి అధికారంలోకి రానున్న వైకాపా ప్రభుత్వం మరిన్ని పథకాలు తేనున్నారని తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బాలగురునాథ్, జెడ్పీ ముఖ్య సలహాదారు ఎస్. ఎ. గౌస్, యువజన అధ్యక్షుడు బాలాజీ, సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు, సర్పంచులు సుబ్బన్న, నీలమ్మ, నాయకులు భూపతి, సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సర్వ సభ సమావేశం

విశాలాంధ్ర - పెళ్లకూరు: సర్వసర సమావేశానికి ముఖ్య అతిథులు రెడ్డి శేఖర్ రెడ్డి మరియు జెడ్పిటిసి ప్రిస్కిల్లా హాజరయ్యారు. జగనన్న సంక్షేమ పథకాలు అందరికీ అందుబాటులో ఉండే విధంగా అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలని పోలం రెడ్డి శేఖర్ రెడ్డి తెలియజేశారు. హౌసింగ్ డిపార్ట్మెం ట్ చాలా వెనకబడి ఉందని మండలంలో ప్రతి ఒక్కరికి హౌస్ పూర్తి చేయాలని అధికారులకు మరియు ప్రజానీకులకు తెలియజేశారు. వచ్చే నెల వేసవికాలం ప్రతి పంచాయతీలో హ్యాండ్ బోరు తప్పనిసరిగా రిపేరు ఉంటే సరిదిద్దాలని వాటర్ ప్రకాష్ రాజ్ కి తెలియజేయడం జరిగింది. హ్యాండ్ బోర్లు రిపేర్ ఉంటే వాటి కావాల్సిన మెటీరియల్ వెంటనే పెట్టి వాటిని త్వరగా రిపేర్ తెలియజేశారు. వ్యవసాయ అధికారి ప్రతి సంవత్సరం కన్నా ఈ సంవత్సరం కాపు చాలా తక్కువగా ఉందని తెలియజేయడం జరిగింది. పంట వేసి ఉండే వారికి నీళ్లు తక్కువైతే వెంటనే మా దృష్టికి తీసుకొస్తే పరిష్కార మార్గం చూపిస్తామని ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుధారాణి, ఎంపీడీవో సురేష్ బాబు, మాతయ్య, అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

వైనాట్ చంద్రగిరి.. భారీ మెజార్టీ సాధించబోతున్నాం

ఇంటింటి ప్రచారంలో పులివర్తి నాని

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : వైసీపీ అరాచక పాలనతో ప్రజలు విసుగు చెందారని,ఒక్క అవకాశం అంటే నమ్మి ఓట్లు వేసిన ప్రజలు ఈ ప్రభుత్వం మాకొద్దు మహాప్రభో అంటున్నారని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. 30 ఏళ్లుగా చంద్రగిరిలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టలేదని ఈసారి "వైనాట్ చంద్రగిరి" అనే నినాదం క్యాడర్ లో బలంగా ఉందన్నారు. మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని' బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన తిరుపతి రూరల్ మండలం, గాంధీపురం పంచాయితీలో పర్యటించారు. ఈ సందర్భంగా మండల నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పులివర్తి నాని ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మినీ మేనిఫెస్టో లోని అంశాలపై అవగాహన కల్పించారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న అరాచక పాలన గురించి ప్రజలకు తెలియజేశారు.వైసీపీ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకతను తీవ్ర స్థాయిలో నెలకొందని పులివర్తి నాని అన్నారు. నా కుటుంబం.. నా ప్రజలు అంటూ కబుర్లు చెప్పే ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కనుమరుగయ్యారని ఆరోపించారు. పదవుల పాకులాటలో నియోజకవర్గాన్ని, సమస్యలను గాలికి వదలేశారని మండిపడ్డారు. ప్రతి గడప తిరుగుతుంటే ప్రజల్లో వైసీపీ ప్రభుత్వం ఉండే వ్యతిరేకత అర్థం అవుతుందన్నారు. ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటు వేస్తామని హామీ ఇస్తున్నారని ఈసారి భారీ మెజార్టీ సాధించబోతున్నామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

సదుంకి నూతన తాసిల్దార్

విశాలాంధ్ర - సదుం : సదుం మండలం లో నూతన తాసిల్దార్ గా నారాయణస్వామి సోమ వారం పదవి బాధ్యతలు స్వీకరించారు ఆయన అనంతపురం జిల్లా నుంచి సదుముకు బదిలీపై వచ్చారు .ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయిలో రెవెన్యూ సమస్య లు ఏదైనా తన దగ్గరకు తీసుకొస్తే తక్షణమే పరిష్కరిస్తానని చెప్పారు. అలాగే ఎటువంటి మండల పరిధిలోని రెవిన్యూ సమస్యలను త్వరగా క్లియర్ చేస్తారు అని చెప్పారు.

బొజ్జలవెంకటసుధీర్ రెడ్డికి అండగా నిలబడండి : బొజ్జలరిషితారెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి అండగా నిలబడాలని ఆయన సతీమణి బొజ్జల రిషితారెడ్డి విజ్ఞప్తి చేశారు. 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె శ్రీకాళహస్తి మండలం యార్లపూడిలో పర్యటించారు. స్థానికులు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. బొజ్జల రిషితారెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. టీడీపీ మినీ మేనిఫెస్టో గురించి వివరించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి రంగినేని చెంచయ్యనాయుడు, యూనిట్ ఇంచార్జి కృష్ణారెడ్డి, తాటిపర్తి ఈశ్వర్రెడ్డి, పాపిరెడ్డి, రవీంద్రనాథరెడ్డి, రఘు తదితరులు పాల్గొన్నారు.

ఉజ్వల భవిష్యత్తుకు విద్య పాత్ర కీలకం

ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య.. సీఎం జగనన్న లక్ష్యం

తుడా చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : ఉజ్వల భవిష్యత్తును రూపొంది చడంలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నోటు పుస్తకాలు, రైటింగ్ ప్యాడ్స్,మెదడుకు పదును పెట్టే ఫజిల్ షీట్ లను పంపిణీకి తుడా ఛైర్మెన్,చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి శ్రీకారం చుట్టారు.సోమవారం రెండో రోజు తిరుపతి రూరల్ మండలం పరిధిలోని పెరుమాళ్ళ పల్లి, పుదిపట్ల, చెర్లోపల్లి, పేరూరు, తుమ్మల గుంట, అవిలాల, సాయి నగర్, పద్మావతీ పురం, వేదాంతపురం పంచాయతీలలోని పాఠశాల విద్యార్థులకు అందజేశారు.చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పిల్లలకు స్వయంగా నోట్ పుస్తకాలను అందజేసి సంతృప్తి వ్యక్తం చేశారు.విద్యార్థులు సైతం కాబోయే ఎమ్మెల్యే అంటూ మోహిత్ రెడ్డితో సెల్ఫీలు తీసుకునేందుకు పోటీపడ్డారు.ఒక్కొక్కరు తీసుకుంటుండగా వారి నుంచి ఫోన్ తీసుకున్న మోహిత్ రెడ్డి గ్రూప్ సెల్ఫీ తీశారు.ఈ ఘటన చెర్లోపల్లి ప్రభుత్వ పాఠశాలలో చోటుచేసుకుంది.ఆయా పాఠశాలలో విద్యాబోధన, క్రీడలు వంటి అంశాలపై ఆరా తీస్తూ మోహిత్ రెడ్డి విద్యార్థులతో ముచ్చటించారు. ప్రభుత్వం పాఠశాలల ఆధునీకరణ, విద్యాబోధనలో మార్పులు,యూనిఫాం, బూట్లు ఇవ్వడం పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు .చెర్లోపల్లి పాఠశాలలో విద్యార్థులతో కలిసి మోహిత్ రెడ్డి మధ్యాహ్న భోజనం తిన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు చంద్రగిరి నియోజకవర్గం పరిధిలో 395 పాఠశాలల్లో 23,150 మంది విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాల పంపిణీకి చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో మనిషికి తిండి,బట్ట, వసతితో పాటు విద్య అత్యంత ఆవశ్యకమని తెలిపారు. వాతావరణంలో మార్పు లు, కోవిడ్ -19 మహమ్మారి, కృత్రిమ మేధస్సు విని యోగం వంటి అనేక కారణాల వల్ల విద్యా రంగంలో అనేక మార్పులు చోటుచేసుకుం టున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

తల్లి దండ్రులు గర్వపడేలా ఎదగాలి

:చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : బాగా చదవాలి.. చదువుకున్న తెలివితో మంచి ఉద్యోగం చేతబట్టి సమాజానికి మంచి చేస్తూ కన్న తల్లి దండ్రులు గర్వ పడేలా ఎదగాలి.. అప్పుడే మనం చదివిన చదువుకు సార్థకత చేకూరుతుంది." అంటూ చెవిరెడ్డి ధ్యానేష రెడ్డి రామచంద్రాపురం మండలంలోని మండలం కుప్పం బాదూరు, రాయల చెరువు, మిట్ట కండ్రిగ, సికేపల్లి, నెత్త కుప్పం, అనుప్పల్లి పంచాయతీల పరిధిలోని 19 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 714 విద్యార్థులకు నోటు పుస్తకాలు, రైటింగ్ ప్యాడ్స్, బ్రెయిన్ ఎక్సర్ సైజ్ ఫజిల్ షీట్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ విద్యా రంగంలో రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపిన జగనన్న పరిపాలనను స్ఫూర్తిగా తీసుకుని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆశీస్సులతో ఈ బృహత్తర కార్యక్రమంను చేపట్టినట్లు తెలిపారు. ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు పరీక్షలు ప్రారంభమవుతున్న తరుణం లో నోటు పుస్తకాలు పంపిణీ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో పిల్లలు, వారి తల్లిదండ్రులు బాధ్యతగా హాజరవడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుజన కుమారి, జిల్లా వ్యవసాయ అడ్వైజరి కమిటీ చైర్మన్ రఘునాథరెడ్డి, ఎంపీపీ ఏవి బ్రహ్మానందంరెడ్డి, జడ్పిటిసి ఢిల్లీ భాను కుమార్ రెడ్డి, మండల కన్వీనర్ ఎద్దల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దామోదర్ రెడ్డి, ఎంపీటీసీలు కృష్ణవేణి, కొట్టె చంద్రశేఖర్ రెడ్డి, ఎద్దుల రాజేష్, నాయకులు యశ్వంత్ రెడ్డి, బీకే రెడ్డి, ఆయా పాఠశాల తల్లిదండ్రులకు చైర్మన్లు, కమిటీ సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలి

- చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

విశాలాంధ్ర - పాకాల : విద్యార్థులు పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని చంద్రగిరి శాసనసభ్యులు చెవి రెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి తెలిపారు. చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు సాధ్య అవుతుందని ఆయన చెప్పారు. సోమవారం పాకాల మండలంలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు నోటు పుస్తకాలు, రైటింగ్ ప్యాడ్లు, పెన్నులు , పెన్సిల్ లు పజిల్స్ తో కూడిన కిట్లను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలు దగ్గర పడుతున్న సమ యంలో విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందనే ఉద్దేశంతో విద్యాసామగ్రిని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని పరీక్షల్లో మంచి మార్కులు సాధించి జీవితంలో మంచి ఉద్యోగం సంపాదించుకొని తల్లిదండ్రులు గర్వపడేలా ఎదగాలన్నారు. విద్య రంగానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెద్దపీట వేశారని నాడు ౦ నేడు పథకం కింద ప్రభుత్వ పాఠశాలలను మోడల్ స్కూల్స్ గా తీర్చిదిద్దారన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులలో ఇంగ్లీష్ మీడియం లో ప్రవేశపెట్టి పేద విద్యార్థులు ఇంగ్లీష్ మీడియం చదివేలా చేశారన్నారు. సంపూర్ణ అక్షరాస్యతే జగనన్న ప్రభుత్వ లక్ష్యమన్నారు. జగనన్న స్ఫూర్తితోనే పేద విద్యార్థులకు ఉపయోగపడాలని విద్యాసంస్థలు పంపిణీ చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు, ఎంపీటీసీలు , ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

ఆసరా నిధుల విడుదలతో

అక్కా చెల్లెమ్మల కళ్ళల్లో ఆనందం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - తడ: రాష్ట్రంలోని అక్క చెల్లెమ్మల కళ్ళల్లో ఆనందం చూసేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాలుగో విడత ఆసరా నిధులను విడుదల చేశారని సూళ్లూరుపేట శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు సోమవారం మండల కేంద్రమైన తడలోని ఎస్ఆర్ఎం గ్రాండ్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన వైఎస్ఆర్ ఆసరా నాలుగో విడత సంబరాలు కార్యక్రమానికి సంజీవయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు తడ మండల జడ్పిటిసి ఇందుమతి మండల ఎంపీపీ కొలవి రఘు జ్యోతి వెలిగించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఆసరా సంబరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ మహిళా సాధికారతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని రాష్ట్రంలో జరుగుతున్న సువర్ణ పాలన చూసి ఓర్వలేని ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు పచ్చ మీడియా దుష్ప్రచారం చేస్తున్నట్లు మండిపడ్డారు చంద్రబాబు నాయుడు ఆయన తనయుడు లోకేష్ బాబు ఎక్కడ ఉంటే అక్కడ వర్షాలు కురవక కరువు తాండవిస్తుందని ఇది జగమెరిగిన సత్యం అని అన్నారు అదే వైయస్సార్ మరియు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పరిపాలనలో సకాలంలో వర్షాలు కురవడంతో పాటు పాడిపంటలు సక్రమంగా పండి రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని గుర్తు చేశారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ వరుసగా నాలుగో సంవత్సరం నాలుగో విడతగా తడ మండల లోని అక్క చెల్లెమ్మలకు 6 కోట్ల50 లక్షల రూపాయలు 700 పొదుపు గ్రుపుల్లోని 7011 మంది మహిళల కి లబ్ది చేకూరిందని తెలిపారు. పొదుపు మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న నగదును వారి కుటుంబ పోషణకు వినియోగించుకుని, ఆర్థిక అభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్య ,వైద్యం, వ్యవసాయానికి ,అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, నిరుపేద కుటుంబం సొంత ఇంటి కల నెరవేర్చడం జరిగిందని తెలిపారు. రానున్న 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి అక్క చెల్లెమ్మ తమ తోడబుట్టిన అన్నలాగా జగనన్న ను మరల ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్సీపీ అధ్యక్షులు కెలవి ఆర్ముగం , సుందరం రెడ్డి కోదండం, నత్తం శ్రీను , మురుగన్ రెడ్డి ఏలయ్య మునుస్వామి రెడ్డి, జయకుమార్ తదితరులు పాల్గొన్నారు..

పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడం సీఎం లక్ష్యం

విశాలాంధ్ర – సూళ్లూరుపేట : సులూరుపేట ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఐదు కోట్ల 13 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ భవనాన్ని సుల్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడం జగన్మోహన్ రెడ్డి ఆశయమని అందులో భాగంగా సూళ్లూరుపేటలో ఈ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ప్రారంభించినట్లు గత రెండు నెలల క్రితం సీఎం చేతుల మీదుగా ప్రారంభించాల్సిన ఈ హెల్త్ సెంటర్ ను వర్షం కారణంగా చివరి క్షణంలో రద్దయినందు వలన తిరిగి ఈ హెల్త్ సెంటర్ ను ఈ దినం ప్రారంభించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 15 మెడికల్ కాలేజీలు పెట్టి నిపుణులైన డాక్టర్లు తయారుచేసి వారి నుంచి పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడం జగన్మోహన్ రెడ్డి ఆశయమని ఎమ్మెల్యే సంజీవయ్య తెలిపారు. ఈ ఆస్పత్రిలో స్కానింగ్లు, బ్లడ్ టెస్ట్ లు, ఈసీజీ మొదలగు పరికరాలు కలిగి ఉన్నాయన్నారు. పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ వైద్యం అందిస్తున్న ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని తెలిపారు. నాయుడుపేటలో కూడా ఐదు కోట్ల 20 లక్షల వేల రూపాయలతో త్వరలోనే కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ప్రారంభిం చబోతు న్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్ర మంలో శాసనసభ్యులతో పాటు ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పద్మ, కౌన్సిలర్లు సౌజన్య, జనార్ధన్, వైస్ చైర్మన్ చిన్ని సత్యనారాయణ, మిజూరు రామకృష్ణారెడ్డి, వైసిపి నాయకులు ఐతా శ్రీధర్, అలవల సురేష్, పర్వత రెడ్డి ప్రభాకర్ రెడ్డి, కాకి శ్రీరామ్మూర్తి, తుపాకుల ప్రసాదు, చిలక యుగంధర్, జెట్టి వేణు యాదవ్, హెల్త్ ఆఫీసర్ జనార్ధన్, భాస్కర్, ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

గుండె సమస్యను చిన్నపాటి చిట్కాలతో అధిగమించవచ్చు

- డాక్టర్ శివరామకృష్ణారెడ్డి

విశాలాంధ్ర – చంద్రగిరి: దైనందన జీవితంలో మనిషికి అనుకోకుండా ఎదురయ్యే గుండె సమస్యలును చిన్నపాటి చిట్కాలతో అధికమించ వచ్చుని డాక్టర్ శివ రామకృష్ణారెడ్డి తెలిపారు. మోహన్ బాబు విశ్వవిద్యాలయం పారామెడికల్ కళాశాలలో సోమవారం బేసిక్ లైఫ్ సపోర్ట్ అనే అంశంపై వర్క్ షాపు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమరాన్ హాస్పిటల్ ఎమర్జెన్సీ విభాగ అధిపతి డాక్టర్. శివరామక్రిష్ణారెడ్డి హాజరయ్యారు. యంబియు దాసరి ఆదిటోరియంలో పారామెడికల్ విద్యార్థులను ఉద్దేశించి ఆయన తన విలువైన సందేశాన్ని అందించారు. దైనందిన జీవితంలో మనిషికి అనుకోకుండా శ్వాస ఇబ్బంది, కళ్ళు తిరగటం, అధిక రక్తపోటు లేదా తక్కువ రక్తపోటు వీటన్నిటి కారణంగా గుండె సమస్య ఏర్పడినప్పుడు మనిషిని చిన్నపాటి చిట్కాలతో కాపాడుకోవచ్చని డాక్టర్ శివరామకృష్ణారెడ్డి చక్కగా వివరించారు. గుండె సమస్య ఏర్పడినప్పుడు అలాంటి వ్యక్తి గుండెను అదమటం చుంబనం అనగా నోటిలో నోరు పెట్టి ఊదటం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమం పారమెడికల్ విభాగాధిపతి డాక్టర్ మానసచక్రవర్తి ఆధ్వర్యంలో నిర్వహించబడించిది. సభాధ్యక్షులుగా యంబియు రిజిస్ట్రార్ ఎ.సారధి వ్యవహరించారు. ఫిజియోథెరపి విభాగాధిపతి డాక్టర్ చక్ర కళాధర్ రెడ్డి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

పేదల భూములు కాపాడండి : చక్రాల ఉష

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: భూ బకాసురుల నుంచి పేదల భూములు కాపాడాలని తిరుపతి పార్లమెంటు తెలుగు మహిళ అధ్యక్షురాలు చక్రాల ఉష విజప్తి చేశారు. తిరుపతి కలెక్టరేట్ లో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో కలెక్టరు డాక్టర్ జి.లక్ష్మీశ ను కలసి ఆమె వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా చక్రాల ఉష మాట్లాడుతూ... శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పేదల భూమికి రక్షణ లేకుండా పోయిందన్నారు. ముఖ్యంగా శ్రీకాళ హస్తి పట్టణ శివారులోని రాజీవ్ నగర్, టైలర్స్ కాలనీ ప్రాంతాల్లో భూ బకాసురులు కొందరు పేదలకు చెందిన ఇళ్ల స్థలాలను దౌర్జన్యంగా ఆక్రమించి అమ్మకానికి పెడుతు న్నారన్నారు. ఈ అక్రమాలపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని చక్రాల ఉష వాపోయారు. కలెక్టరు స్పందించి పేదలకు తగు న్యాయం చేయాలని ఆమె కోరారు. కలెక్టరు లక్ష్మీశ ఇందుకు సానుకూలంగా స్పందించారు.

బలిజ భవన నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని అయ్యల నాడు చెరువులో బలిజ భవన నిర్మాణానికి సోమవారం శ్రీకాళ హస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి భూమిపూజ చేశారు. బలిజల అభ్యున్నతి తాను కట్టుబడి ఉన్నానని ఈ సందర్భంగా బియ్యపు మధుసూదనరెడ్డి చెప్పారు. బలిజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ భవనం నిర్మిస్తున్నా మన్నారు. బలిజలందరూ ఐకమత్యంగా ఉండాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కోలా ఆనంద్, అంజూరు శ్రీనివాసులు, విశ్రాంత న్యాయమూర్తి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెద్దిరెడ్డి ఓటమి భయంతోనే

టిడిపి నేతలపై అక్రమ కేసులు

టిడిపి మైనార్టీ యువ నాయకులు సయ్యద్ సుహేల్ భాష

విశాలాంధ్ర – పుంగనూరు: నియోజకవర్గ టిడిపి మైనార్టీ యువ నాయకులు సయ్యద్ సుహేల్ భాష సోమవారం రోజున తన నివాసం నందు మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న వేళ తెలుగు దేశం పార్టీ నేతలను బూతుల్లో ఏజెంట్లుగా కూర్చోనివ్వకుండా ఉండడం కోసం రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దుర్మార్గంగా తన కనుసనల్లో పనిచేసే విధంగా పోలీసులను తయారు చేసుకొని వారి ద్వారా నియోజకవర్గంలో పరిధిలో ఉన్న ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డితో పాటు 29 మంది ముఖ్య నేతలపై పలమనేరు డీఎస్పీ సుధాకర్ రెడ్డి నేతృత్వంలో రౌడీ షీటర్ కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు అంతేగాక నియోజకవర్గ పరిధిలో టిడిపి పార్టీ తరపున గట్టిగా పని చేసే దాదాపు 200 మంది పైన ఈ అక్రమ కేసులు పెట్టి ఎన్నికల ముందు బైండ్ ఓవర్ చేసి గెలవాలని చూడడం జరుగుతున్నదన్నారు నియోజవర్గ పరిధిలో చల్లా రామచంద్రారెడ్డికి ప్రజలు నుండి వస్తున్న స్పందన చూసి ఓరలేక రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇలాంటి అక్రమాలకు పాల్పడడం జరుగుతున్నది అన్నారు మీరు ఎన్ని అక్రమ కేసులు పెట్టిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త పార్టీ గెలుపు కోసం సైనికుల ముందుకు వెళ్తారు గాని వెనుకు తగ్గే ప్రసక్తే లేదని హెచ్చరించారు రాబోయే రోజుల్లో వైయస్సార్ పార్టీకి ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పడం జరుగుతుందన్నారు రెండు నెలల్లో వైసిపి ప్రభుత్వం ఓడిపోవడం జరుగుతుందని అధికారులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన అవసరం ఉంటుందన్నారు రాబోయే మా ప్రభుత్వంలో అక్రమాలకు పాల్పడే అధికారులపై కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరిస్తున్నామన్నారు అధికారు లంతా ఎన్నికల నిబంధనలు మేలుకో నడుచుకొని రాజ్యాంగబద్ధంగా ఎన్నికలు సజావుగాజరిగే విధంగా కృషి చేయాలన్నారు

ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో

స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ఉండాలి: డిఈఓ

విశాలాంధ్ర – పుత్తూరు టౌన్ : పుత్తూరు బాలికల ఉన్నత పాఠశాల యందు జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు నూతన స్కౌట్స్ అండ్ గైడ్స్ బిగినర్స్ కోర్స్ శిక్షణా తరగతులు జరిగాయి ఇందులో ప్రభుత్వ పాఠశాల నుండి అత్యధిక స్కౌట్స్ అండ్ గైడ్స్ కు సంబంధించినవి ఉపాధ్యాయులు పాల్గొన్నారు వీరి యందు జిల్లా ట్రైనింగ్ కమిషనర్ జి వెంకటేశ్వర్లు, ఎం ఎం రెడ్డి మరియు బాల్య ప్రసాద్ ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించి విద్యార్థి దశ నుండే క్రమశిక్షణ ఓర్పు సహనాన్ని మరియు శారీరక అభివృద్ధికి ఈ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఏ విధంగా ఉపయోగపడుతుందని దానిపైన ప్రత్యేక అవగాహన కల్పించారు , 80 యూనిట్ రిజిస్ట్రేషన్లు జరిగాయి , జిల్లా కార్యదర్శి జయరాం మరియు జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎం కుప్పి రెడ్డి జిల్లా కార్యనిర్వాహణ గురించి ప్రత్యేకించి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ ప్రతి స్కూల్ నందు యూనిట్ రిజిస్ట్రేషన్ సమగ్రవంతంగా నిర్వహించి ఈ కార్యక్రమము జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ పూర్తి బాధ్యతగా ఏ వెంకటేశ్వర్లు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో నాగలాపురంయం ఈ ఓ రాజు ఫిజికల్ డైరెక్టర్ బాబు గర్ల్స్ హై స్కూల్ హెడ్మాస్టర్ భువనేశ్వరి రోవర్స్ అండ్ రేంజర్స్ డిస్టిక్ కో ఆర్డినేటర్ శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

తహసిల్దార్‌గా పి.ఎండి .అలీ ఖాన్

విశాలాంధ్ర – బుచ్చినాయుడు కండ్రిగ : సార్వత్రిక ఎన్నికలలో భాగంగా అధికారుల బదిలీలు చేపట్టిన విధానంలో మండల తహసిల్దారుగా పిఎండి ఆలీ ఖాన్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన భార్గవి కర్నూలు జిల్లా నంద్యాల ప్రాంతానికి బదిలీపై వెళ్లగా, కర్నూలు జిల్లా నుంచి బదిలీపై ఇక్కడికి పి.ఎండి ఆలీ ఖాన్ బాధితులు చేపట్టారు. ఈయన ను, డి టి. చంద్ర బాబు నాయుడు, సీనియర్ అసిస్టెంట్ నాగరాజు,సన్మానించారు.

శెట్టిపల్లి సమస్యలపై సీపీఎం నిరసన

విశాలాంధ్ర – తిరుపతి సిటీ: శెట్టిపల్లి ప్లాట్స్ బాధితులు తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద సోమవారం నిరసన వ్యక్తం చేశారు. కమిషనర్ అందుబాటులో లేని కారణంగా మున్సిపల్ కార్యాలయ అధికారి మోహన్ కు వినతిపత్రం అందజేశారు. ఇందులో ప్రధాన డిమాండ్లు....రెండు సెంట్లు తక్కువ కాకుండా ప్రతి ఒక్కరికి ప్లాట్ ఇవ్వాలని, కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి కాంట్రాక్టర్ ను నియమించాలని, ఇందుకు సంబంధించి నిధులను కేటాయించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్లో ఉన్న సర్వే నంబర్లకు సంబంధించిన ప్లాట్లకు ప్రొసీడింగ్స్ కాపీలను వెంటనే ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కార్యదర్శి వి. నాగరాజు, నగర కార్యదర్శి సుబ్రహ్మణ్యం, కమిటీ నాయకులు రాధాకృష్ణ, ఎన్ శ్రీనివాసులు, ఏ.సురేష్, జయచంద్ర, శివరాత్రి వీరభద్రయ్య, రాజేంద్ర, కొట్టిడి సురేష్, కుమార్ నాయుడు, రోజా, రాణి, హేమలత, ప్రభాకర్, ప్లాట్లు యజమానులు పాల్గొన్నారు.

టీడీపీ హయాంలోనే వన్నెకుల క్షత్రియులకు న్యాయం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: తెలుగుదేశం హయాంలోనే వన్నెకుల క్షత్రియులకు న్యాయం జరిగిందని ఆ కుల సంఘం నేతలు చెప్పారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు. వన్నెకుల క్షత్రియ జైత్రయాత్ర పేరుతో నిర్వహించిన సభలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుపై చేసిన అసత్య ఆరోపణలను వారు తీవ్రంగా ఖండించారు. టీడీపీ హయాంలో వన్నెకుల క్షత్రియులకు ప్రాధాన్యం ఇవ్వలేదని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. 1985లోనే చంద్రబాబునాయుడు సూచన మేరకు నందమూరి తారక రామారావు శ్రీకాళహస్తి నుంచి సత్రవాడ మునిరామయ్యను శాసనసభకు పంపడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఆయన్నే తుడా ఛైర్మన్ గా కూడా చేశారని గుర్తు చేశారు..2014లో సిపాయి సుబ్రమణ్యం తెలుగుదేశం పార్టీలో చేరితే... ఆయనకు మెడికల్ అండ్ హెల్త్ బోర్డ్ డైరెక్టర్ గా... రాష్ట్ర పార్టీ కార్యదర్శిగా... వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ ఏర్పాటు చేసి మొట్టమొదటి చైర్మన్ గా అవకాశం కల్పించింది చంద్రబాబు నాయుడు కాదా అని వారు నిలదీశారు. పేట రాధారెడ్డికి పురపాలక సంఘం ఛైర్మన్‌గా అవకాశం కల్పించారన్నారు. అదేవిధంగా జడ్పీటీసీలు, ఎంపీపీలుగా అవకాశం కల్పించార్నారు. వన్నెకుల క్షత్రియులను రాజకీయంగా అత్యున్నత స్థానాన్ని ఇచ్చింది చంద్రబాబు అని వారు చెప్పారు. శ్రీకాళహస్తిలో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి గతంలో వన్నెరెడ్ల కోసం కమ్యూనిటీ భవనం నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా స్థలం ఇప్పించారన్నారు. బియ్యపు మధుసూదనరెడ్డి ఎమ్మెల్యే అయ్యాక వన్నెకుల క్షత్రియులపై వేధింసపులు ఎక్కువయ్యా యని వారు ఆరోపించారు. పేట బాలాజీరెడ్డిని ఆర్థికంగా దెబ్బతీయడానికి క్రషర్ పని నిలిపి వేయించారన్నారు. వైసీపీ నేతల ఆరోపణలు వన్నెకుల క్షత్రియులు ప్రతి ఒక్కరూ ఖండించాలని వారు కోరారు. వన్నెకుల క్షత్రియులు టీడీపీకి అండగా నిలవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డివారి గురవారెడ్డి, మిన్నల రవి, ఎంఎస్ రెడ్డి, పోలూరు శ్రీనివాసులురెడ్డి, కేవీ ప్రతాప్, దొరై రాజ్ రెడ్డి, శివశంకర్ రెడ్డి, శివారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి,యువరాజు రెడ్డి, రమణ, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులుకు

రాజ్యసభ సీటు కేటాయించాల్సిందే

బలిజ సామాజిక వర్గ వైకాపా కార్పొరేటర్లు డిమాండ్

విశాలాంధ్ర -చిత్తూరు : రాష్ట్రంలో గత ఐదేళ్లుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా ఉన్న కాపు సామాజిక వర్గాన్ని విస్మరించడం తగదని చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బలిజ సామాజికవర్గ వైకాపా కార్పొరేటర్లు ఆవేదన వ్యక్తం చేశారు. చిత్తూర్ నగరపాలక సంస్థ బలిజ సామాజిక వర్గానికి చెందిన వైకాపా కార్పొరేటర్లు సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరులతో మాట్లాడారు. 2019 లో ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి 151 సీట్లను అప్పగిస్తే 2024 లో కాపు సామాజిక వర్గాన్ని విస్మరించడం తగదన్నారు. 72 నియోజకవర్గాలలో 20 లక్షల మంది కాపు సామాజిక వర్గం ఉన్నారన్నారు. కానీ 47 చోట్ల ఒకే సామాజిక వర్గానికి సీటు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. చిత్తూరులో 2019లో 44 వేల మెజార్టీతో గెలుపొందిన కాపు సామాజిక వర్గాన్ని విస్మరించడం తగదన్నారు. ప్రస్తుతం చిత్తూరులో మరో సామాజిక వర్గానికి ఎమ్మెల్యే సీటును కేటాయించి, కాపు సామాజిక వర్గానికి రాజ్యసభ టికెట్ ఇస్తానని మాట ఇచ్చి జగన్మోహన్ రెడ్డి మడమ తిప్పడం పద్ధతి కాదన్నారు. కాపు సామాజిక వర్గాన్ని విస్మరిస్తే మరో కార్యాచరణకు సిద్ధమవుతామని హెచ్చరించారు. రాష్ట్రంలోని మొత్తం జనాభాలో ఒక కోటి జనాభా బలిజ సామాజిక వర్గానిదేనని, అదే విధంగా ఆంధ్రప్రదేశ్ లోని మొత్తం 175 అసెంబ్లీ స్థానాల్లో దాదాపు 70 స్థానాల్లో బలిజ సామాజిక వర్గం ఓటర్లే అధికంగా ఉన్న విషయాన్ని ముఖ్యమంత్రి గమనించాలన్నారు. రెడ్డి సామాజిక వర్గానికి చిత్తూరు అసెంబ్లీ టికెట్ కేటాయించిన సందర్భంగా రానున్న ఎన్నికల్లో రాజ్యసభ సీటును బలిజ కులానికి చెందిన ప్రస్తుత ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులుకు కేటాయిస్తామని చెప్పిన విషయాన్ని గుర్తెరగాలన్నారు. ఇకనైనా ముఖ్యమంత్రి జగన్ చిత్తూరు ఎమ్మెల్యే శ్రీనివాసులుకు రాజ్యసభ సీటు కేటాయించేలా తన నిర్ణయాన్ని ప్రకటించాలన్నారు. లేనిపక్షంలో తమ తదుపరి కార్యాచరణను ప్రకటించాల్సి వస్తుందని హెచ్చరించారు ఈ సమావేశంలో చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కో - ఆప్షన్ సభ్యులు కోలా కిరణ్, కార్పొరేటర్లు శ్రీకాంత్ పూర్ణచంద్రరావు, వైసిపి నాయకులు రఘు, రవి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి నిరోధక పార్టీ వైఎస్ఆర్సిపి : నెలవల సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర - పెళ్లకూరు: మండలం లోని చింతపూడి పంచాయతీలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ , సుల్లూరుపేట టిడిపి ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. ఎస్సీ ఎస్టీ బీసీ కార్పొరేషన్ లో అభివృద్ధి తేచ్చిన ఘనత ఒక నారా చంద్రబాబునాయుడుకి దక్కుతుందని తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధి నిరోధిక పార్టీగా వైఎస్ఆర్సిపి ఉందని నెలల సుబ్రహ్మణ్యం పేర్కొన్నాడు. నాలుగున్నర ఏళ్లవుతున్న రోడ్లు ,మంచినీటి త్రాగునీటి సమస్య కనీసం తీర్చలేని ప్రభుత్వం వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అని పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ లకు మైనారిటీ అన్ని రంగాలలో అభివృద్ధిలో బాటలో వేసిన ఒకే ఒక నాయకుడు చంద్రబాబునాయుడు అని తెలియజే శారు. ఈ కార్యక్రమానికి సంచి కృష్ణయ్య, దామర ప్రసాద్ నాయుడు, కేవీ నాయుడు, మీరయ్య, పరుశురాం, మునేష్, సురేష్ నాయుడు, గురవయ్య, బాలరాజు, ఆరూరు సుబ్రహ్మణ్యం, గురువారెడ్డి, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

చెవిరెడ్డి పెళ్ళికానుక పంపిణీ

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలంలోని పాకాల గ్రామపంచాయతీ గుట్ట కింద ఇండ్లకు చెందిన పూజిత , సందీప్ కుమార్ లకు చంద్రగిరి శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సోమవారం పెళ్లి కానుకను అందించారు. గత కొంతకాలంగా చంద్రగిరి నియోజకవర్గం. పరిధిలో వివాహం చేసుకుంటున్న నూతన వధూవరులకు చెవిరెడ్డి పెళ్ళికానుక అందిస్తున్నారు. ఇందులో భాగంగా త్వరలో వివాహం చేసుకోనున్న పూజిత , సందీప్ కుమార్ లకు బంగారు తాళిబొట్టు ,మెట్టెలు ,నూతన వస్త్రాలు, వివాహ శుభాకాంక్షలు తెలియజేస్తూ ముద్రించిన గ్రీటింగ్ కార్డులను ఎమ్మెల్యే పంపించారు. ఆయన పంపిన పెళ్లి కానుకను స్థానిక నాయకులు వధూవరుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సురేఖ ,వైకాపా బీసీ సెల్ కన్వీనర్ మధుబాబు, నాయకులు సుధాకర్ ,కాముడు, మురళీకృష్ణ ,చంద్రశేఖర్ , నిత్యానందం, అంతోని, రాజ, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగంలో విప్లవాత్మక మార్పుల అమలుకు కృషిచేయాలి : ఎంఈఓ

విశాలాంధ్ర -పలమనేరు : విద్యారంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పుల అమలుకు ఉపాధ్యాయులు కృషిచేయాలని గంగవరం ఎంఈఓ వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.ఏ.పి. వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ పలమనేరు డివిజన్ ఆధ్వర్యంలో ముద్రించిన 2024 - డైరీలు, కేలండ ర్ లు, స్టికర్ లను అసోసియేషన్ నాయకులతో కలిసి స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ఆవరణలో సోమవారం ఏంఈఓలు వేణుగోపాల్ రెడ్డి,శ్రీనివాసులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్ర విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను డైరీలో అద్భుతంగా ముద్రించారన్నారు.ఇదేగాక ఉద్యోగ మరియు ఉపాధ్యాయులకు సంభందించిన సర్వీసు విషయాలు ముద్రించడం వలన ఆ వర్గాలకు ఎంతగానో ఉపయోగకరమన్నారు. జిల్లా వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ఎన్.సోమ చంద్రారెడ్డి మాట్లా డుతూ.... ఉద్యోగ ఉపాధ్యాయులు తమకు రావలసిన బకాయిలు, పి.ఆర్.సీ.అమలు గురించి ప్రభుత్వంతో పోరాటం చేయడం తప్పులేదు గానీ, బకాయిలు ఇస్తున్న వాటిని కూడా ఇవ్వలేదని దుష్ప్రచారం చేయడం,జి. ఓ.లకు వక్రభాష్యం చెప్పడం తగదన్నారు. డి.ఎస్సీ - 2024 ప్రకటించి వెంటనే ఉద్యోగాలు ఇవ్వడానికి షెడ్యూ ల్ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలు పుష్పావతి ,కోశాధికారి ఏ.ఆర్.కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు లత,పలమనేరు డివిజన్ వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రోషన్ ఆలీఖాన్, కార్యద ర్శులు సదాశివ వడయార్,రెడ్డి శంకర్,కార్యవర్గ సభ్యులు పద్మ,సులో చన, మునిరత్నం, సుశీల, నిర్మల,శ్రీదేవి,మురళి కుమారి,రిటైర్డు ఉపాధ్యాయులు నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర - కార్వేటినగరం : మండల పరిధిలోని డిఎం.పురం గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యులు కోనేటి ధన శేఖర్ యాదవ్, భార్య ఉష దంపతుల ఇద్దరు కుమార్తెలు పర్ణిక, జ్ఞానవిక, ఒకే రోజు పుట్టిన సందర్భంగా సోమవారం రాస్ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం, పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధుల మధ్య పుట్టినరోజు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రకాష్, వృద్ధులు 30 మంది పాల్గొన్నారు.

టీడీపీ నేత సతీమణి మృతికి కురుగొండ్ల నివాళి

విశాలాంధ్ర -బాలాయపల్లి : మండలం లోని అంబలపూడి గ్రామం లో టీడీపీ నాయకులు సముద్రాల మల్లికార్జున సతీమణి వెంకటర మణమ్మ ఆదివారం చనిపోయారు.విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ సోమవారం వారి ఇంటికి వెళ్లి ఆమె పార్థీవదేహానికి పూలమాల నివాళి అర్పించారు. ఆయన తో పాటు టీడీపీ మండల అధ్యక్షులు రాయి మస్తాన్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జీ రాయి సత్యనారాయణ, యూనిట్ ఇంచార్జీ తాళ్లూరు ప్రసాద్ నాయుడు, గ్రామ అధ్యక్షులు భాస్కర్, వెంకటగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి గల్లా శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

200 రోజులు పూర్తిచేసుకున్న అన్న క్యాంటీన్

విశాలాంధ్ర - గుడిపాల : చిత్తూరు నియోజకవర్గం గుడిపాల మండలం ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ ఈరోజు 200 రోజు మండల పార్టీ అధ్యక్షులు శ్రీ సుబ్రహ్మణ్య నాయుడు ఆధ్వర్యంలో గుడిపాల పంచాయతీకి చెందిన వి యన్ కండిగ గ్రామస్తులు తుమ్మల మోహన్ నాయుడు గారి భార్య తుమ్మల వాణిశ్రీ జ్ఞాపకార్థంగా భోజనం వితరణ నిర్వహించడం జరిగింది, ఇందులో పాల్గొన్న వాళ్లు వాళ్ల కుటుంబ సభ్యులు ,శంకర్ చౌదరి, కిట్టు, గోపి, శేఖర్, సుధాకర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

మూడు దేవాలయాల్లో చోరీ

విశాలాంధ్ర -బాలాయపల్లి : మండలం లోని చిలమనూరు గ్రామం లో మూడు దేవాలయాల్లో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేసారని ఎస్ ఐ మహబూబ్ సుభాని తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు మేరకు చిలమనూరు గ్రామం లోని మెయిన్ లో ఉన్న పాండురంగస్వామి దేవాలయం, ఎస్సీ కాలనీ నందు గల పాండురంగస్వామి దేవాలయం, మాతమ్మ దేవాలయం నందు 18గ్రాములు బంగారం,5000 రూపాయలు నగదు దొంగిలించినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

అమరనాథ రెడ్డికి పెరుగుతున్న జనాదరణ

అడుగడుగునా నీరాజనాలు తెలియజేసిన ప్రజలు

విశాలాంధ్ర- పలమనేరు : పలమనేరులో మాజీ మంత్రి అమరనాథరెడ్డికి రోజురోజుకు జనాదరణ పెరుగుతోంది. ఎన్నికల నేపథ్యంలో ఆయన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని గత నాలుగైదు నెలలుగా నియోజకవర్గంలో చేపడుతున్నారు. ఆ మేరకు సోమవారం పలమనేర్ పట్టణంలోని చరకా కాలనీ, విద్యానగర్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, మిషన్ స్కూల్ వీధి, తపాల మునస్వామి వీధి, జీయప్ప వీధి, మునిపాపన్న వీధి, భజంత్రీ వీధి, గుడియాతం రోడ్డు లలో ఆయన పర్యటన సాగింది. ఈ సందర్భంగా వాడ వాడలా ఆయనకు జనం నీరాజనాలు పట్టారు. గజపూల మాలలు శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన చరకా కాలనీ మరియు శ్రీనగర్ కాలనీలలో పార్టీ జెండాలను ఆవిష్కరించి ప్రజలనుదేశించి ప్రసంగించారు. వైకాపా ప్రభుత్వ వ్యతిరేక విధానాల పై ఆయన విమర్శనాస్త్రాలు సంధించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్.వి. బాలాజీ,రామచంద్ర నాయుడు, ఆర్.బి.సి. కుట్టి, గిరిబాబు, సుబ్రహ్మణ్యం గౌడు,నాగరాజు, రమేష్, మోహన, శ్రీనివాసులు, నదీం,మురళి, సుబ్రహ్మణ్యంలతో పాటు జనసేన నాయకులు దిలీప్, చైతన్య, నాగరాజు,హరీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

యాచకులకు అన్నం ప్యాకెట్లు పంపిణీ

విశాలాంధ్ర -పలమనేరు : పట్టణంలోని యాచకులకు జిల్లా దళిత నాయకుడు .సామా జిక సేవ కార్యకర్త.కే చిన్న కుమార్తె కార్తికేయన్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం యాచకులకు అన్నం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా.చిన్న మాట్లాడుతూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటాను అందులో భాగంగానే ఈరోజు నా కుమార్తె పుట్టిన రోజు సందర్భంగా పలువురు యాచకులకు అన్నం ప్యాకెట్లు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలపై

ఒప్పంద జి.ఓను విడుదలచేయాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర -చిత్తూరు: మున్సిపల్ పారిశుద్ధ్యం ఇంజనీరింగ్ విభాగం కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు జీ వో ను విడుదల చేయాలని సోమవారం రాష్ట్ర సంఘం పిలుపుమేరకు చిత్తూర్ నగరపాలక సంస్థ కార్యాలయం ముందు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు ఈ కార్యక్రమం సురేష్, జయశంకర్ నాయకత్వంలో జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎస్ .నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు, ఇంజనీర్ విభాగం కార్మికులు సమస్యల పరిష్కారం కానందున రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేయడంతో ప్రభుత్వం స్పందించి రాష్ట్ర కార్మిక సంఘం నాయకులను చర్చలు ఆహ్వానించి చర్చించిన తర్వాత ప్రభుత్వం కార్మికులకు కొన్ని హామీలు ఇచ్చి మినిట్స్ ఒప్పందం చేసుకున్నది ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీని జీవో ద్వారా విడుదల చేయడంలో ప్రభుత్వ జాప్యం నికి ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు జీవోలను వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ నాయకత్వంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కే.మని, కే .రమాదేవి,పి. రఘు, లత రెడ్డి తో పాటు మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు సురేష్ ,జయ శంకర్ ,సుగుణ, సుభాషిని, చిత్ర ,పరదేశి, వినోద్,శోభన్‌బాబుసాయిబుల్లెమ్మ వినాయకమ్మ ఈశ్వరన్ తదితరులు పాల్గొన్నారు.

భారత్ బంద్ విజయవంతం చేయాలి

ఉభయ కమ్యూనిస్టులు పిలుపు

విశాలాంధ్ర - బుచ్చి నాయుడు కండ్రిగ : ఈనెల 16వ తేదీన జరిగే గ్రామీణ భారత్ బంద్ ను విజయవంతం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దాసరి జనార్ధన్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సోమవారం సిపిఐ సిపిఎం ఏఐటియుసి సిఐటియు నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం రైతులపై నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు గిట్టుబాటు ధరలు అందించాలన్నారు. మోడీ ప్రభుత్వం వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ కు భారతరత్న అవార్డు ఇచ్చి రైతులను మోసం చేస్తున్నారన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నినాదాలు పై ఈనెల 16వ తేదీన జరిగే భారత్ బంద్ కార్మికులు, వ్యవసాయ కార్మికులు , తరలి రావాలన్నారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సిపిఎం నలుగూరి రమణయ్య , మురళి, చంద్రమ్మ ,నాగరాజు, మణి, పోలయ్య, పాల్గొన్నారు.

పుత్తూరు సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ లో అవగాహన సదస్సు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: నారాయణ వనం ఎఐసిటిఇ ట్రైనింగ్. లెర్నింగ్ అకాడెమీ ద్వారా ఫెడరేటెడ్ లెర్నింగ్ (ఎంప వరింగ్ సెక్యూరిటీ అండ్ డిసెంట్రలైసెడ్ ఎఐ అప్లికేషన్స్) పైన ఒక వారం రోజుల పాటు ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ను కళాశాల అధినేత డాక్టర్ కొండూరు అశోక్ రాజు వైస్ చైర్ పర్సన్ డాక్టర్ ఇందిరా వేణి డైరెక్టర్ డాక్టర్ పి సుబ్బరాజు కళాశాలల ప్రిన్సిపాల్స్ డాక్టర్ కె.చంద్రశేఖర్ రెడ్డి డాక్టర్ ఎం జనార్ధన్ రాజు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జి గోపీనాథ్ సి .ఎస్. ఈ హెచ్.ఓ.డి అండ్ ప్రొఫెసర్ డాక్టర్ బి గీతా వాణి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ కె అశోక రాజు మాట్లాడుతూ ఇలాంటి ఇన్నోవేటివ్ నిర్వహణకు ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తామని తెలియ జేస్తూ దేశం నలువైపులా నుంచి వచ్చిన 100 మంది పైగా అధ్యాపకులకు శుభాభినందనలు తెలియ జేశారు.ఇందులో భాగంగా ముఖ్య అతిథి గా డాక్టర్ టి.రాధాకృష్ణ (ప్రొఫెసర్ ఎమెరిటస్, అడ్వైసర్ తెలంగాణ) రిసోర్స్ పర్సన్ డాక్టర్ జి రామ కృష్ణ (అసోసియేట్ ప్రొఫెసర్ ఐఐటీ తిరుపతి) పాల్గొని అధ్యాపక బృందానికి ఫెడరేటెడ్ లెర్నింగ్ యొక్క ప్రాముఖ్యత ఉపయోగాలు మార్కెట్ అవసరాల గురించి చాలా క్షుణ్ణంగా వివరించారు. ఈ ఎఫ్ డిపి నిర్వహణకు కృషి చేసిన కన్వీనర్ డాక్టర్ బి గీతావాణి కో ఆర్డినేటర్ డాక్టర్ ఆరుముగం సురేష్‌లను అభినందించారు.

అభీష్టద మృత్యుంజయ స్వామిని దర్శించుకున్న జడ్పీ చైర్మన్

విశాలాంధ్ర-చౌడేపల్లి: పట్టణం లో గల అభీదష్టద మృత్యుంజయ స్వామి వారిని సతీసమేతంగా దర్శించుకున్న జిల్లా పరిషత్ చైర్మన్ జి.శ్రీనివాసులు.ఈ సందర్భముగా స్వామి వారికి విశేష పూజలు చేశారు.ఆలయ అర్చకులు పూర్ణకుంభం తో స్వాగతం పలికి మంత్రోచ్చారణ చేసి అశిర్వచనం చేశారు.తీర్ధ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమం లో చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్య సలహాధారుడు డాక్టర్.చంద్రశేఖర్ రెడ్డి,జడ్పిటిసి నడింపల్లి దామోధర్ రాజు,ఎం.పి.పి గాజుల రామ్మూర్తి,ఎం.పి.టీ.సి. తొండా శ్రీరాములు ,సర్పంచ్ భరత్ వరుణ్ ,బోయకొండ మాజీ చైర్మన్ శంకర్ నారాయణ,యస్సి సెల్ అధ్యక్షులు వరదన గోవిందయ్య ,స్థానిక వై.సి.పి నాయకులు పాల్గొన్నారు.

ఈ నెల 14 న జరిగే వై ఎస్ ఆర్ ఆసరా కార్యక్రమం విజయవంతం చేయండి ..ఎమ్మెల్యే ఎన్. వెంకటేగౌడ

విశాలాంధ్ర - పలమనేరు : ఈనెల 14 న పలమనేరు మున్సిపాలిటీకి సంబంధించి జరగనున్న "వైఎస్సార్ ఆసరా" కార్యక్రమంలో విజయవంతం చేయాలనీ పలమనేరు ఎమ్మెల్యే ఎన్. వెంకటేగౌడ పిలుపు నిచ్చారు.సోమవారం పట్టణంలో ని ఎమ్మెల్యే కార్యాలయంలో మున్సిపాలిటీ వైసిపి ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఈ వై ఎస్ ఆర్ ఆసరా కార్యక్రమాలు రాజంపేట ఎంపీ,లోకసభ ప్యానల్ స్పీకర్ మిథున్ రెడ్డి హాజరుకానున్నారని మహిళామణులు,ప్రజలు, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

దళితుల భూమిలో శవాలను పూడ్చరాదని

కలెక్టరేట్ ఎదుట డిహెచ్ పిఎస్ నిరసన

విశాలాంధ్ర- చిత్తూరు: అనుపుపల్లి దళితులకు సంబంధించిన పట్టా భూమిలో శవాలను పూడ్చడం అన్యాయమని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు దళిత హక్కుల పోరాట సమితి డి హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా డిహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ నాగరాజు మాట్లాడుతూ దళితులకు ప్రభుత్వం ,సంబంధిత రెవెన్యూ అధికారులు స్మశాన వాటికలను ఏర్పాటు చేయడంలో మాకు వ్యతిరేకం కాదని జిల్లాలో ప్రతి దళితవాడకు స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని అందులో మౌలిక వసతులు కల్పించాలని స్మశాన వాటికలో కబ్జా గురికాకుండా ఆక్రమణలకు గురి కాకుండా ప్రహరీ గోడలను నిర్మించాలని కోరుకుంటున్నామని కానీ దళితులకు సంబంధించిన పట్టా భూమిలో ఉద్దేశపూర్వకంగా శవాలను వేయడం దీనికి అధికారులు వత్తాసు పలకడం ఎంతవరకు సమంజసం అని సూటిగా ప్రశ్నించారు. ఈ పద్ధతి సరైనది కాదన్నరు అక్కడ చుట్టుపక్క ప్రాంతాల్లో భూస్వాములు కబ్జా చేసిన భూములను గుర్తించి ఆ భూముల్లో స్మశానవాటికలను ఏర్పాటు చేయలే తప్ప బైపాస్ రోడ్డు పక్కన దళితులకు సంబంధించి పట్టా భూమిలో స్మశానాలకు కేటాయించడం తగదన్నారు దీనిపై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని సంబంధిత శవాలు వేచిన పట్టా భూములను పరిశీలించి నిజా నిజాలు వాస్తవ పరిస్థితులను తెలుసుకొని ఆ దళిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు దీన్ని వెనక నుండి నడిపిస్తున్న అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో డిహెచ్పిఎస్ నాయకులు రఘు, మణి ,ఏఐటీయూసీ నాయకులు రమాదేవి, బాధితులు సాంసంగ్, సదాశివ, సైమన్, మార్టిన్, రాజేంద్రన్ ,హేమమాలిని, రాజకుమారి, చిట్టిబాబు, థామస్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌టియు తిరుపతి జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శిగా జగన్నాథం

విశాలాంధ్ర - తిరుపతి: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్ టి యు) తిరుపతి జిల్లా శాఖ నూతన కార్యవర్గాన్ని సోమవారం స్థానిక ఎస్టీయు భవన్, తిరుపతి నందు జరిగిన జిల్లా వార్షిక కౌన్సిల్ సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర నేత గాజుల నాగేశ్వరరావు పర్యవేక్షణలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి గురు ప్రసాద్, చిట్టిబాబులు తెలిపారు.జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏ జగన్నాథం (,తిరుపతి అర్బన్),అధ్యక్షులుగా కే. రమేష్ బాబు (గూడూరు) , ఆర్థిక కార్యదర్శిగా కటారి మోహన్ (పుత్తూరు) లను ఎన్నుకున్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై రాజీ లేని పోరాటం సాగిస్తామని వారు తెలియ జేశారు.మరియు అసోసియేట్ అధ్యక్షులుగా ముని కృష్ణమ నాయుడు (తిరుపతి అర్బన్), ఆది శేషయ్య (వరదయ్య పాలెం),మల్లేశ్వర్ (వై వి పాలెం), లక్ష్మయ్య (కండ్రిగ). కోటేశ్వర రావు (డక్కిలి), గుమ్మడి మురళి (కండ్రిగ),ఉపాధ్యక్షులుగా కోటేశ్వరన్ (సత్య వేడు),కేశవులు (పుత్తూరు), తొండు కృష్ణయ్య(తొట్టంబేడు), రమాదేవి(తిరుపతి అర్బన్),సునీత (వెంకట గిరి),.కృష్ణమ నాయుడు (తిరుపతి),.శ్రీనివాసులు(శ్రీకాళహస్తి),అదనపు ప్రధాన కార్యదర్శులుగా పెరిమిడి దేవేంద్ర(కండ్రిగ), రత్నయ్య (బాలాయ పల్లె),దేవేంద్ర యాదవ్(నాగలాపురం),. మునిశేఖర్(తిరుపతి రూరల్), కార్య దర్శులు గా శ్రీనివాస రాజు(పుత్తూరు), ప్రసాద్ (ఓజిలి), కృష్ణయ్య (వెంకట గిరి), చింతపూడి,శారదమ్మ(కండ్రిగ),గోవర్ధన్(పుత్తూరు), శోభనా దేవి(పుత్తూరు),చంద్రశేఖర్ (కేవీబీ పురం),శ్రీనివాసులు(చంద్రగిరి),విజయ్ శేఖర్రెడ్డి(తిరుపతి అర్బన్), ఆర్థిక కమిటీ సభ్యులుగా రాజశేఖర్ (ఏర్పేడు),శ్యాం సుందర్(వరదయ్య పాలెం), రాష్ట్ర కౌన్సిలర్లు గా,గాజుల నాగేశ్వర రావు (పురం),.ధనంజయ నాయుడు (తిరుపతి అర్బన్),తాళ్లూరు.శ్రీనివాసులు నాయుడు (డక్కిలి),యువశ్రీ మురళి(కండ్రిగ),వేంకటేశ్వర రెడ్డి(చంద్రగిరి),రమణా రెడ్డి (తిరుపతి రూరల్),రమేష్ (పుత్తూరు), వేణుగోపాల్(తిరుపతి అర్బన్),రామాంజేయులు (ఏర్పేడు),మహిళా కన్వీనర్గా .రేణుకా దేవి(తిరుపతి అర్బన్),మైనారిటీ కన్వీనర్లుగా,మీర్జా గయా జుద్దీన్ (డక్కిలి),. ముజీబ్ (వరదయ్య పాలెం),కన్వీనర్ లుగా,. రమేష్ నాయక్(తిరుపతి అర్బన్),శ్రీహరి(కేవీబీ పురం),ఉపాధ్యాయ వాణీ కన్వీనర్ గాహరిబాబు(ఏర్పేడు),సాంస్కృతిక కమిటీ కన్వీనర్ గాపోలూరు జగన్నాథం(కండ్రిగ),జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా రాజా రామచంద్ర(ఏర్పేడు), వేంకటేశులు (పుత్తూరు) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం :పాశిం సంధ్యారాణి

విశాలాంధ్ర - గూడూరు : రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే సతీమణి పాశిం సంధ్యారాణి అన్నారు. సోమవారం గూడూరు పట్టణంలో బాబు షూరిటి భవిష్యత్ కి గ్యారెంటీ ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో బాగంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గూడూరు పట్టణం 5వ వార్డు నవాజ్ కట్టలో స్థానిక నాయకులు వాటంబేటీ శివకుమార్, చేవూరు మధు, సయ్యద్ ఆధ్వర్యంలో సంధ్యా రాణి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆరాచక పాలన గురించి వివరించారు. నవరత్నాల పేరుతో అందరిని మోసం చేసిందని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావాలన్నారు. అధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణాధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, అలీ హుస్సేన్, అమరయ్య నాయుడు, మహిళలు మట్టం శ్రావణి రెడ్డి, గుండాల బారతి, కోడిపర్తి కల్పన, నూర్జహన్, సుధ, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వారపు సంతలో అన్నదానం

విశాలాంధ్ర - పాకాల : స్థానిక పట్టణంలోని వారపు సంతలో వైకాపా ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత కొద్ది కాలంగా పట్టణంలో సోమవారం జరిగే వారపుసంతకు వచ్చే అన్నదాతలకు కొనుగోలుదారులకు చంద్రగిరి శాసనసభ్యులు చెవి రెడ్డి భాస్కర్ రెడ్డి ఉచితంగా బోజనాన్ని పంపిణీచేస్తున్నారు. ఇందులోభాగంగా చెవిరెడ్డి ఏర్పాటు చేసిన భోజనాన్ని స్థానిక వైకాపా నాయకులు రైతులకు, వ్యాపారస్తులకు , కొనుగోలుదారులకు వడ్డించారు.

తనిఖీ కేంద్రం వద్ద విదేశీ మద్యం సీసాలు పట్టివేత

విశాలాంధ్ర - తడ : ఎన్నికల దృష్ట్యా రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన బివిపాలెం ఉమ్మడి తనిఖీ కేంద్రం వద్ద వాహనాల తనిఖీలలో థాయిలాండ్ నుండి కావలికి అక్రమంగా తరలిస్తున్న 33 మద్యం సీసాలను సోమవారం రాత్రి తడ పోలీసులు పట్టుకున్న సంఘటన చోటుచేసుకుంది తడ పోలీస్ స్టేషన్ ఎ.ఎస్.ఐ శ్రీ కుమార్ రెడ్డి సమాచారం మేరకు కావలి ప్రాంతానికి చెందిన ప్రతాప్,రవి కిషోర్, వెంకట్రావ్ అనే ముగ్గురు యువకులు థాయిలాండ్ నుండి విమానం లో తెచ్చుకున్న 33 విదేశీ మద్యం బాటిళ్లను కావలికి చెందిన సురేష్ అనే స్నేహితుని కారులో అక్రమంగా విదేశీ మద్యం సీసాలను తరలిస్తుండగా బీవీ పాలెం ఉమ్మడి తనిఖీ కేంద్రం వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా పట్టుకున్నామని పట్టుబడ్డ మద్యం తో పాటు నలుగురు యువకులు కారుని కూడా అదుపులో తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏ ఎస్ ఐ శ్రీ కుమార్ రెడ్డి పేర్కొన్నారు ఈ దాడుల్లో కారూరు వీఆర్వో బాబు తడ పోలీసులు పాల్గొన్నారు.

తండ్రికి ఆర్థిక సహాయం చేయాలని కుమారుడు వినతి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మండలంలోని వేణుగోపాలపురం గ్రామానికి చెందిన సహదేవ నాయుడు కుమారుడు వెంకటేష్ 38 అప్పుల బాధతో మృతి చెందాడు. మృతి చెందిన తండ్రికి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కుమారుడు కిషోర్ సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ నాగరాజుకు సిపిఐ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య సహాయంతో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మృతుడు కుమారుడు కిషోర్ మాట్లాడుతూ వ్యవసాయానికి సుమారు 15 లక్షల రూపాయలు అప్పుచేసి వ్యవసాయానికి పిల్లల చదువులు కోసం అప్పులు చేశాడు , చేసిన అప్పులు తీర్చలేని స్థితిలో ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందాడు దీంతో మా కుటుంబం వీధిన పడింది. ప్రభుత్వం ఆర్థికంగా వెనుకబడిన నా కుటుంబ ఆదుకోవాలని కోరారు.

చిరు వ్యాపారస్తులపై

హథీరాంజీ మఠం అధికారుల దౌర్జన్యం నశించాలి

భూఆక్రమణ దారులకు అమ్ముడుపోయిన మఠం అధికారులు

చిరు వ్యాపారస్తులను కాపాడుకుంటాం.... భూ కబ్జాదారులను తరిమికొడతాం : సిపిఐ

విశాలాంధ్ర - తిరుపతి: భూఆక్రమణ దారులకు హతి రాంజీ మఠం అధికారులు అమ్ముడుపోయి చిరు వ్యాపారస్తుల పొట్ట కొడితే పేదల పక్షాన నిలబడి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు, జిల్లా కార్యదర్శి పి. మురళి హెచ్చరించారు. సోమవారం ఉదయం 10 గంటలకు హాతి రాంజీ మఠం అధికారులు జెసిబి లు తీసుకొని వచ్చి శ్రీనివాస కళ్యాణ మండపాల వద్ద చిరు వ్యాపారస్తులపై దౌర్జన్యం చేసి వారు ఎండకు వేసుకున్న పట్టలను దౌర్జన్యంగా తొలగించారు. తెలుసుకున్న సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు అక్కడికి చేరుకొని చిరు వ్యాపారస్తులకు మద్దతుగా నిలబడడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు ,జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ ఎం కె నాయుడు కాలనీలో మఠం భూములలో కోట్లాది రూపాయలకు అమ్ముకొని విల్లాల కట్టుకుంటున్న వాటిని ఏమీ పట్టించుకోకుండా, తిరుపతి నగరంలో మఠం భూములన్ని భూకబ్జాదారులు విచ్చలవిడిగా ఆక్రమిస్తున్న వాటి జోలికి పోకుండా వారు ఇచ్చే ముడుపులకు అధికారులు అమ్ముడుపోయి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. రెండు నెలల క్రితం శ్రీనివాస కళ్యాణ మండపాలు ఎదురుగా కొంత మంది భూ ఆక్రమ దారులు కంచి వేసుకున్న వాటిని పట్టించుకోకుండా మఠం భూములు కాపాడకస్తున్న చిరు వ్యాపార స్తులపై దౌర్జన్యం చేసి వారిని ఖాళీ చేయించి భూ ఆక్రమణదారుల చేతిలో పెట్టడానికే మఠం అధికారుల విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని వాపోయారు. మఠం అధికారులని , జెసిబిలను అడ్డుకుంటే పోలీసులు రాగా పెద్ద ఎత్తున మహిళలు అందరూ అడ్డుకోవడంతో మఠం అధికారులు పోలీసులు వెను తిరగడం జరిగింది. వారం రోజులలో ఎంకే నాయుడు కాలనీలో కట్టిన అక్రమాలను కూల్చివేయాలని లేకపోతే కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో మట్టం భూములలో పేదలకు ఇల్లు పంచుతామని మఠం అధికారులకు హెచ్చరించారు. రేపు మంగళ వారం పెద్ద ఎత్తున వీధి వ్యాపారస్తులు ఆధ్వర్యంలో హతి రాంజీ మఠం కార్యాలయం వద్ద నిరసన కార్యక్ర మం చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్య దర్శులు చంద్రశేఖర్ రెడ్డి ,కె.రాధా కృష్ణ , నగర కార్యవర్గ సభ్యులు ఎన్ డి రవి, పద్మానాభ రెడ్డి ,రామ కృష్ణ, చలపతి, జింక నాగరాజు, శ్రీనివాస్, వెంకటేష్, సురేష్, ఏపీ బాల ,ఆర్వి రమేష్, అల్లా బాషా, విజయ ,హరిత ,అలివే లమ్మ ,ఎల్ కె నాయుడు, పూర్ణ, చిరు వ్యాపారస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఓటర్ నమోదు యాప్‌లపై అవగాహన కల్పించాలి: డిఆర్డిఏ పిడి

విశాలాంధ్ర -చిత్తూరు: ఓటు ప్రాధాన్యతపై ప్రభుత్వం నిర్దేశించిన యాప్ ల పై గ్రామీణ ప్రాంతాల్లోనే మహిళలకు సంపూర్ణ అవగాహన కల్పించడానికి స్వయం సహాయక సంఘ సభ్యులు కృషి చేయాలని చిత్తూర్ డి ఆర్ డి ఏ పి డి తులసి పిలుపునిచ్చారు.భారత ప్రజాస్వామ్య దేశంలో ఓటుకు అత్యంత ప్రాధాన్యత ఉందని, ప్రతి ఓటరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాల ఏర్పాటుతో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళలకు ఆర్థికపరమైన పలు అంశాలపై అవగా హన కలిగిందని, ఇదే తరహాలో గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల్లో ప్రజాస్వామ్య విలువలను పెంచి, ఓటు విలువ దాని ప్రాధాన్యతపై అవగాహన కల్పించడానికి జిల్లాలోని 31 మండలాల్లో సమాచార కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇందులో భాగంగా ఎన్నికల సంఘం నిర్దేశించిన ఓటర్ల హెల్ప్ లైన్ యాప్, సి విజిల్, తో పాటు సాక్ష్యం యాప్ లపై మండల సమాఖ్యలో ముమ్మర చర్చ జరిగే విధంగా కార్యాచరణ ప్రణాళికలను రూపొందించినట్లు పేర్కొన్నారు. ముందుగా ఈ యాప్ లపై ఏపీఎంలకు శిక్షణ ఇవ్వడం తదుపరి వీరి ద్వారా డి ఆర్ డి ఏ కింది స్థాయి సిబ్బందికి ఎమ్మెస్ ఓలకు ప్రత్యేక శిక్షణ తరగతుల ద్వారా అవగాహన కల్పించాలని నిర్ణయించమన్నారు. మై ఓట్ మై డ్యూటీ అన్న నిదానంతో గ్రామీణ ప్రాంతాల్లో అర్హత కలిగిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయడం, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటును సద్వినియోగం చేసుకునే విధంగా సంఘ సభ్యులు కృషి చేయాల న్నారు. ఎన్నికల సంఘం ఓటర్ నమోదు అర్హత కలిగిన యువతీ యువకులు తమ ఓటు ను నమోదు చేసుకోవడానికి హెల్ప్ లైన్, దివ్యాంగులు ఓటు హక్కును వినియోగించుకునే సాక్ష్యం యాప్, సి విజిల్ యాప్ లను అందుబాటులోకి తెచ్చిందని వీటిపై అందరికీ అవగాహన కల్పించాలని లక్ష్యంతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. యువతను చైతన్యపరచడానికి ఫ్లాష్ మాబ్, గ్రామీణ మహిళల్లో ఓటు హక్కు వినియోగం తదితర అంశాలపై ఇటీవల మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు స్వయం సహాయక సంఘ సభ్యులు ద్వారా వర్క్ షాప్ నిర్వహించడంతోపాటు ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. అలాగే మండల కేంద్రాల్లో ఇందు కోసం ప్రత్యేక ఏర్పాటు చేసిన సమాచార కేంద్రాల్లో ఓటర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియతో పాటు ఈవీఎంల వినియోగం తదితర అంశాలపై అవగా హన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు అత్యంత విలువైందని దీన్ని సద్వినియోగం చేసుకునే విధంగా గ్రామీణ మహిళను సంఘ సభ్యులు చైతన్య పరచడానికి కృషి చేయాలని విన్నవించారు.

హమాలీ కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

- ఏఐటియుసి డిమాండ్

విశాలాంధ్ర -చిత్తూరు: ఏ పీ హామాలి ముఠా జట్టు కాలని వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ కే .రమాదేవి నాయకత్వంలో హామాలి కార్మికులు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ .నాగరాజు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సుమారు 50 కోట్ల మంది అసంఘటిత కార్మికులు పనిచేస్తూ ఉన్నారని అందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుమారు 25 లక్షలు మంది హమాలీ కార్మికులు పనిచేస్తున్నారని వారికి ప్రభుత్వం నుండి ఎలాంటి రాయితీలు సదుపాయాలు అందకపోవడం బాధాకరమన్నారు హమాలి హెడ్ లోడ్ యాక్ట్ చట్టం కొన్ని రాష్ట్రాల్లో అమలవుతున్నదని మన రాష్ట్రంలో కూడా అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు మాదిరిగానే హ మాలి కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కూడా హమాలీ కార్మికులకు వర్తింపజేస్తూ సంవత్సరానికి ఒకసారి ప్రతి జిల్లాలో హెల్త్ క్యాంపులో నిర్వహించాలని హమాలి కార్మికులకు ఇళ్లస్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ధర్నా కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు కే . మణి,వర్కింగ్ ప్రెసిడెంట్ కె. రమాదేవి , పి.రఘు, హామాలి వర్కర్స్ యూనియన్ నాయకులు కృష్ణన్, మణి ,కమల్, దేవరాజులు, శరవణ, పయని ,లక్ష్మయ్య, వెంకటేశు, బాబు, విజయ్, ప్రభాకర్, దాము ,ఢిల్లీ, అరుణ్, చిన్ని రాజ్, కుమార్, అశోక్, పునీత్ ,లోకేష్, కుట్టి, వినోద్ ,అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

విజయవంతమైన ఉచిత మెడికల్ క్యాంప్

- ప్రారంభించిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ

విశాలాంధ్ర - తిరుపతి: రేణిగుంట మండలం తూకివాకం పంచాయతీలో గల ఏఎన్ఆర్ కాలనీలో రమాదేవి హాస్పిటల్ వారి సహకారంతో వైఎస్ మనీ వారి అబ్బాయిల పుట్టిన రోజు సందర్భంగా స్వగ్రామములో ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించడం జరిగింది.ఈ మెడికల్ క్యాంపును సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు గారు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె రాధాకృష్ణ లు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టిన రోజు సందర్భంగా గ్రామానికి ఎంతో కొంత సహాయం చేయాలని సొంత గ్రామంలో ఉన్న వృద్ధులకు పేదలకు ఎంతో కొంత సహాయం చేయాలన్న ఉద్దేశంతోఅందరికీ ఉచితంగా వైద్యం అందిధామని రమాదేవి హాస్పిటల్ వారి సహకారం తీసుకొని ఈరోజు ఇక్కడ ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం మధ్యాహ్నం అందరికీ భోజన సౌకర్యం ఏర్పాటు చేయడం మంచి శుభ పరిణామం అని కొనియాడారుఈ కార్యక్రమంలో సిపిఐ తిరుపతి నగర కార్యదర్శి విశ్వనాథం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి సిపిఐ మండల కార్యదర్శి మోహన్ రెడ్డి ఏఐటియుసి మండల కార్యదర్శి కార్తీక్ తూకివాకం సర్పంచ్ ఎమ్మెస్సార్ గారు మరియు ఎంపీటీసీ ఆనందరావు వచ్చి ఆశీర్వదించడం జరిగింది.

చిత్ర లేఖము పోటీలో తృతీయ స్థానంలో మోడల్ స్కూల్ విద్యార్థిని నేహశ్రీ

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి జిల్లా యార్రావారిపాలెం మండలంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని. నేహశ్రీ కి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ వారు నిర్వహించిన జాతీయ బాలికల దినోత్సవం జనవరి 2024సందర్భంగా ఆడపిల్లల పరిరక్షణ రక్షణకై గర్భస్థ పూర్వ మరియు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్ష నిషేధ చట్టం -1994పై చిత్ర లేఖన పోటీలో జిల్లా స్థాయిలో తృతీయ బహుమతి 2000రూపాయలుపొందినది అని కళాశాల ప్రిన్సిపాల్ ,బి .టి . శ్రీదేవి ఒక ప్రకటనలో తెలుపుతూ విద్యార్థిని అభినందించారు.పాఠశాల కమిటీ చైర్మన్ మరియు సభ్యులు ,బోధన ,బోధనేత సిబ్బంది విద్యార్థిని ప్రశంసించారు.

మండల సర్వసభ్య సమావేశంలో రచ్చరచ్చ

రసాభాసగా జరిగిన సమావేశం - హౌసింగ్ అధికారులపై ఎంపీపీ ఆగ్రహం

విశాలాంధ్ర - తిరుపతి : యర్రావారి పాలెం మండల సర్వసభ్య సమావేశం రచ్చ రచ్చ అయింది. సమావేశం రసాభాసగా సాగింది. జగనన్న పక్కా ఇళ్ల నిర్మాణ బిల్లులను సకాలంలో చెల్లించలేదని హౌసింగ్ ఏఈ కాంతారావు పై ఎంపీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. వివరాలు యర్రవారి పాలెం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ రెడ్డమ్మ అధ్యక్షతన వెలుగు కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ జగనన్న కాలనీలో పేదలు నిర్మించుకున్న ఇళ్లకు హౌసింగ్ ఏఈ కాంతారావు సకాలంలో బిల్లులు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎంతో ఉన్నత ఆశయంతో జగనన్న ఇళ్ల నిర్మాణాలను చేపట్టిందని, అయితే అధికారుల నిర్లక్ష్యం వలన ఈ పథకం నీరుగారి పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అర్హులందరికీ అందజేయాలని సూచించారు. అలాగే రాబోవు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో ఎక్కడ త్రాగునీటి సమస్య లేకుండా చూసుకోవాలని సర్పంచ్ లను కోరారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కరుణాకర్ రెడ్డి, మండల ప్రత్యేక ఆహ్వానితులు చెంగల్ రెడ్డి, తాసిల్దార్, ఎంపీడీవో, సచివాలయ సిబ్బంది,ఎంపీటీసీలు,సర్పంచులు అధికారులు పాల్గొన్నారు.